


# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 9, అక్టోబర్ 2026 16 పేజీలు


### కోటి చీరలతో

## బతుకమ్మ పండుగకు సర్కార్ సన్నద్ధం

**ఆడపడుచులకు పండుగ కానుకగా చీరలు.. సిరిసిల్ల చేనేతకు భారీ ఆర్డర్లు**

**ముత్తారం, ప్రభాతవార్త:** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పండుగ కానుక అందించేందుకు ఏర్పాట్లు ముమ్మ రం చేసింది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఈ ఏడాది అక్కా చెల్లెళ్ల కు బతుకమ్మ చీరలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహి ళలను ఆకట్టుకునేలా చిలకపచ్చ రంగులో రూపొందించిన చీరలను పంపిణీ చేయను న్నారు. పండుగకు మరో 10 రోజులు ఉండగానే జిల్లాకు ఇప్పటికే సగం చీరలు చేరుకోవడంతో పంపిణీ ఏర్పాట్లు వేగం పుంజుకు న్నాయి.



2లో

## పేకాట స్థావరాలపై సీసీఎస్,స్పెషల్ బ్రాంచ్




**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త**

**మెట్‌పల్లిలో జోరుగా పేకాట్ట అనే శీర్షికన ప్రచురితమైన వార్తా కథనానికి జిల్లా పోలీసు అధికారులు స్పందించినట్లు సమాచారం. మెట్‌పల్లి ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిర్వాహకులు, పేకాట ఆడుతున్న వారి వివరాలను సేకరించేందుకు సీసీఎస్ పోలీసులు మెట్ పల్లి కి గురువారం చేరుకు న్నట్లు సమాచారం తెలిసింది. పేకాట నిర్వాహకులు, పలువురు పేకాట రాయుళ్ల మొబైల్ నంబర్లను సేకరించి, వారి కదలికలను లొకేషన్ ఆధారంగా గుర్తించేందుకు సిసిఎస్ పోలీసులు నిఘా పెంచినట్లు సమాచారం. పేకాటకు సంబంధించిన స్థావరాలపై ప్రత్యేక దృష్టి సారించి, సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది.**

2లో

**"వార్త"కథనానికి జిల్లా పోలీసుల స్పందన**

**మెట్‌పల్లికి చేరుకున్న సీసీఎస్ పోలీసులు**

**పేకాటరాయుళ్లు, నిర్వాహకుల వివరాల సేకరణ..**

**మొబైల్ నంబర్ల లొకేషన్ ల పై ఆరా..!**

## తోటల్లో వనవాసం

**కనుకులలో కీడు భయం.. ఊరు విడిచి తోటల్లోకి**

**రెండు నెలల్లో 15 మంది మృతి..**

**ఇళ్లకు తాళాలు పాఠశాలలు, దుకాణాలు మూసివేత..**



2లో

**సుల్తానాబాద్, ప్రభాత వార్త: సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామం లో వరుస మరణాలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. గత రెండు నెలల్లో వివిధ అనా రోగ్య సమస్యలు, ఇతర కారణాలతో 15 మంది మృతి చెందడంతో గ్రామానికి ఏదో కీడు సోకిందనే నమ్మకం ప్రజల్లో నెలకొంది. ఒకరి దశదినకర్మ పూర్తికాక ముందే మరొకరు మృతి చెందుతుండటంతో గ్రామస్థుల్లో చావుభయం నెలకొంది.**

## డీజిల్ దారిలో వికెట్ డౌన్...?

**ఒక్కొక్కరిగా బయటకు..?.. అష్టదిగ్బంధనంలో అధికారుల బలి..!**



2లో

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: డీజిల్ కుంభకోణం వ్యవహారం మళ్లీ మొదలుపెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా మూడో వికెట్ పడిపోయినట్టు విశ్వసినీయంగా తెలుస్తోంది. కొన్ని సంవత్సరాల పాటు నిరాటంకంగా సాగిన అవినీతి డీజిల్ కుంభకోణం మరకలు తుడిచే క్రమంలో అధికారులపై జరిగిన, జరుగుతున్న మానసిక దాడుల నేపథ్యంలో స్వచ్ఛందంగానే వారు పక్కకు తప్పుకుంటున్నట్టు తెలుస్తోంది.**

# పేకాట స్థావరాలపై సీసీఎస్, స్పెషల్ బ్రాంచ్ నిఘా

## "వార్త"కథనానికి జిల్లా పోలీసుల స్పందన

## మెట్‌పల్లికి చేరుకున్న సీసీఎస్ పోలీసులు

## పేకాటరాయుళ్లు, నిర్వాహకుల వివరాల సేకరణ..

## మొబైల్ నంబర్ల లొకేషన్ ల పై ఆరా..!

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త**

మెట్‌పల్లిలో జోరుగా పేకాట్ట అనే శీర్షికన ప్రచురితమైన వార్తా కథనానికి జిల్లా పోలీసు అధికారులు స్పందించినట్లు సమాచారం. మెట్‌పల్లి ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిర్వాహకులు, పేకాట ఆడుతున్న వారి వివరాలను సేకరించేందుకు సీసీఎస్ పోలీసులు మెట్ పల్లికి గురువారం చేరుకున్నట్లు సమాచారం తెలిసింది. పేకాట నిర్వాహకులు, పలువురు పేకాటరాయుళ్ల మొబైల్ నంబర్లను సేకరించి, వారి కదలికలను లొకేషన్ ఆధారంగా గుర్తించేందుకు సిసిఎస్ పోలీసులు నిఘా పెంచినట్లు సమాచారం. పేకాటకు సంబంధించిన స్థావరాలపై ప్రత్యేక దృష్టి సారించి, సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది.

### రంగంలోకి స్పెషల్ బ్రాంచ్

పేకాట వ్యవహారంపై స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్ విభాగాలు సైతం సమాచార సేకరణలో నిమగ్నమైనట్లు సమాచారం. పేకాట నిర్వహణకు సంబంధించి అందుతున్న సమాచారాన్ని క్రోడీకరించి, అవసరమైన చర్యలకు అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా, పేకాట నిర్వాహకులకు, పేకాటరాయుళ్లకు మెట్ పల్లి డివిజన్ లో కొందరు పోలీసులు పరోక్షంగా సహకరిస్తున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి...! అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు...! ఆరోపణలు నిజమా కాదా అన్నది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

### పేకాటరాయుళ్లలో గుబులు

సీసీఎస్, స్పెషల్ బ్రాంచ్ పోలీసుల నిఘా నేపథ్యంలో పేకాట నిర్వాహకులు, పేకాటరాయుళ్లలో ఆందోళన మొదలైనట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. పేకాటకు బానిసై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల్లో మాత్రం సిసిఎస్ పోలీసుల చర్యలపై ఆశాభావం వ్యక్తమవుతోంది. పేకాట కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇకనైనా సర్కిల్ స్థాయి పోలీసు అధికారులు పేకాటపై కఠిన వైఖరి అవలంబించి, పేకాట స్థావరాలను పూర్తిగా నియంత్రించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.






# తోటల్లో వనవాసం

## కనుకులలో కీడు భయం.. ఊరు విడిచి తోటల్లోకి

## రెండు నెలల్లో 15 మంది మృతి..

## ఇళ్లకు తాళాలు పాఠశాలలు, దుకాణాలు మూసివేత..

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలో వరుస మరణాలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు నెలల్లో వివిధ అనారోగ్య సమస్యలు, ఇతర కారణాలతో 15 మంది మృతి చెందడంతో గ్రామానికి ఏదో కీడు సోకిందనే నమ్మకం ప్రజల్లో నెలకొంది. ఒకరి దశదినకర్మ పూర్తికాకముందే మరొకరు మృతి చెందుతుండటంతో గ్రామస్థుల్లో చావుభయం నెలకొంది.

### ఊరు ఖాళీ చేసి...

వరుస మరణాలతో ఆందోళనకు గురైన గ్రామస్థులు కీడు నివారణలో భాగంగా ఇళ్లకు తాళాలు వేశారు. పాఠశాలలు, దుకాణాలు, మద్యం దుకాణాలను మూసివేసి గ్రామ పొలిమేరలు దాటి సమీపంలోని తోటలకు తరలివెళ్లారు. ఇళ్లలో పొయ్యి వెలిగించకుండా రోజంతా తోటల్లోనే వంటలు చేసుకుని తింటున్నారు. పొద్దు గుంకిన తర్వాతే ఇళ్లకు తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కవిత మాట్లాడుతూ.. గత రెండు నెలల్లో గ్రామంలో వరుసగా పలువురు మృతి చెందడంతో ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని తెలిపారు. ఒకరి దశదినకర్మ పూర్తికాకముందే మరొకరు మృతి చెందడంతో గ్రామస్థులు భయపడుతున్నారని పేర్కొన్నారు. గ్రామానికి పట్టిన కీడు తొలగిపోవాలనే ఉద్దేశంతో అందరి అంగీకారంతో ఇళ్లకు తాళాలు వేసి తోటలకు వెళ్లినట్లు చెప్పారు. తోటల్లోనే వంటలు చేసుకుని, సాయంత్రం తర్వాత ఇళ్లకు తిరిగి వస్తున్నామని తెలిపారు. ఈ విధంగా చేస్తే గ్రామానికి పట్టిన గండం తొలగి వరుస మరణాలు ఆగిపోతాయని గ్రామస్థులు నమ్ముతున్నారని ఆమె వివరించారు.

### అధికారులు స్పందించాలి..

కంప్యూటర్ యుగంలోనూ ఇలాంటి మూఢనమ్మకాలను ఆశ్రయించడం పట్ల విద్యావంతులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించేందుకు అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి రెండు నెలల్లో చోటుచేసుకున్న 15 మరణాలకు గల కారణాలను వైద్యపరంగా విశ్లేషించాలని సూచిస్తున్నారు. ప్రజల్లో శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహించి భయాన్ని తొలగించాలని కోరుతున్నారు.

# డీజిల్ దారిలో వికెట్ డౌన్...?

## ఒక్కొక్కరిగా బయటకు..?

## అష్టదిగ్బంధనంలో అధికారుల బలి..!

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** డీజిల్ కుంభకోణం వ్యవహారం మళ్లీ మొదలుపెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా మూడో వికెట్ పడిపోయినట్టు విశ్వసినీయంగా తెలుస్తోంది. కొన్ని సంవత్సరాల పాటు నిరాటంకంగా సాగిన అవినీతి డీజిల్ కుంభకోణం మరకలు తుడిచే క్రమంలో అధికారులపై జరిగిన, జరుగుతున్న మానసిక దాడుల నేపథ్యంలో స్వచ్ఛందంగానే వారు పక్కకు తప్పుకుంటున్నట్టు తెలుస్తోంది. కేవలం తమ ఖజానా నింపుకునేందుకు సాగిన డీజిల్ పంపకాల పర్వం ఆగి దాదాపు సంవత్సరకాలం కాగా మళ్లీ అవినీతి తిమింగలాల పెత్తనం సాగబోతోందా అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. ఏది ఏమైనా కార్పొరేషన్ లో జాతీయ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో శానిటేషన్ విభాగం ఉద్యోగులు ఒక్కొక్కరుగా వెళ్ళిపోతుండడం ఏం జరుగుతుందో అని ఉత్కంఠ రేపుతుంది. అధికారం లేకున్నా గ్రీన్ పెన్ వాడుతూ పెత్తనం చెలాయించే ప్రయత్నం చేస్తున్న కొందరు అధికారుల చేతుల్లో కార్పొరేషన్ ఏం కాబోతుందో కాలమే నిర్ణయించాలి.

### ఒక్కొక్కరిగా బయటకు...?

దాదాపు సంవత్సర కాలంగా భద్రంగా ఉన్న శానిటేషన్ విభాగంలో అధికారులు ఒక్కొక్కరిగా బయటకు వెళ్ళటం పలు అనుమానాలకు తావిస్తున్నట్టు తెలుస్తోంది. అదే సమయంలో పాత కాపులు పట్టు పెంచుకునే దిశగా సాగిస్తున్న ప్రయత్నాలు నగరవాసులనే కాక మొత్తం కార్పొరేషన్ ఉద్యోగుల గుబులు పుట్టిస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. మొదట ఒక సానిటేషన్ సూపర్వైజర్ తో మొదలైన బదిలీ నేడు హెల్త్ ఆఫీసర్ వెళ్లిపోవడంతో ఆగుతుందా అనే అనుమానాలు మొదలయ్యాయి. అయితే కేవలం సానిటేషన్ విభాగం అధికారులు మాత్రమే ఎందుకు కావాలని వెళ్ళిపోతున్నారని అనుమానాలు పాలకవర్గానికి కానీ ఉన్నతాధికారులకు కానీ కలగడం లేదా అనేది అంతుచిక్కని ప్రశ్నలా ఉంది.

### ఆటలో అధికారుల బలి...?

మొత్తంగా చూసుకుంటే అధికారులపై వచ్చిన ఆరోపణలు జరిగిన బదిలీలు గమనిస్తుంటే పూర్తిగా డీజిల్ కోసం జరిగే పోరాటంలో అధికారులు బలయ్యారని వాదనను ఎక్కువగా వినిపిస్తున్నాయి. గతంలో కొన్ని సంవత్సరాలు నిరాటంకంగా జరిగిన డీజిల్ కుంభకోణంపై విచారణ పూర్తికాకుండానే మళ్లీ అదే డీజిల్ కోసం అంతుచిక్కని దిగ్బంధనలు చేస్తుండటం అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అయితే వెళ్లిన అధికారుల స్థానంలో మళ్లీ వేరే అధికారులు కరీంనగర్ కార్పొరేషన్ వచ్చేందుకు ఎందుకు వెనకాడుతున్నారు అనేది అంతుచిక్కని బ్రహ్మ పదార్థమే ఆడడంలో అతిశయోక్తి లేదేమో. ముందు ముందు కాలంలో పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించి అధికారులతో కలిసి డీజిల్ కుంభకోణం జరగకుండా అడ్డుకట్ట వేస్తారని నగర ప్రజలు ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు. పోరాటానికి సిద్ధం: మహమ్మద్ ఆమీర్ సామాజిక కార్యక క్తేవలం డిజిట్ బిల్లులు పెద్ద మొత్తంలో తగ్గించి కార్పొరేషన్ ఖజానాను కాపాడినందుకు హెల్త్ ఆఫీసర్ కు ఇచ్చిన బహుమతి ఇది. రాకరాక నగరపాలక సంస్థకు ఒక హెల్త్ ఆఫీసర్ వస్తే అసంబద్ధ ఆరోపణలు చేసి వెల్లగొట్టడం అమానుషం. రాబోయే రోజుల్లో బల్దియాలో జరిగిన డీజిల్ కుంభకోణంపై విచారణ పూర్తి చేసేందుకు, పెద్ద ఎత్తున నిరసన తెలిపేందుకు, పోరాటం నగరవాసిగా, సామాజిక కార్యకర్తగా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

# కోటి చీరలతో బతుకమ్మ పండుగకు సర్కార్ సన్నద్ధం

## ఆడపడుచులకు పండుగ కానుకగా చీరలు..

## సిరిసిల్ల చేనేతకు భారీ ఆర్డర్లు

**ముత్తారం, ప్రభాతవార్త:** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పండుగ కానుక అందించేందుకు ఏర్పాట్లు ముమ్మ రం చేసింది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఈ ఏడాది అక్కా చెల్లెళ్ల కు బతుకమ్మ చీరలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహి ళలను ఆకట్టుకునేలా చిలకపచ్చ రంగులో రూపొందించిన చీరలను పంపిణీ చేయనున్నారు. పండుగకు మరో 10 రోజులు ఉండగానే జిల్లాకు ఇప్పటికే సగం చీరలు చేరుకోవడంతో పంపిణీ ఏర్పాట్లు వేగం పుంజుకు న్నాయి.

### సద్దుల బతుకమ్మకు ముందే చీరల పంపిణీ...

మిగిలిన చీరలు కూడా త్వరలోనే జిల్లాకు చేరుకోనున్నాయని అధికారులు తెలిపారు. సద్దుల బతుకమ్మకు రెండు రోజుల ముందుగానే మహిళలకు చీరలను అందించేలా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం అవసరమైన చర్యలను అధికారులు చేపడుతున్నారు.

### కొత్త చీరల ఆవిష్కరణ...

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ కొత్త బతుకమ్మ చీరలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిరిసిల్లలోని 130 మరమగ్గాల సొసైటీలకు కోటి చీరల ఉత్పత్తికి సంబంధించిన ఆర్డర్లు అందించారు.

### 7 కోట్ల మీటర్ల వస్త్రంతో కోటి చీరలు...

కోటి చీరల ఉత్పత్తికి సుమారు 7 కోట్ల మీటర్ల వస్త్రం అవసరం కానుంది. ఇందుకు సంబంధించిన ఆర్డర్లను 130 మరమగ్గాల సొసైటీలకు అందిం చారు. భారీ స్థాయిలో ఉత్పత్తి చేపట్టడంతో సిరిసిల్ల చేనేత రంగానికి మరింత పని లభించనుంది.

### చేనేత కార్మికులకు 67 నెలల ఉపాధి...

కోటి మంది మహిళలకు కోటి చీరలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన భారీ ఆర్డర్లతో సిరిసిల్ల లోని చేనేత, మరమగ్గాల కార్మికులకు ఆరు నుంచి ఏడు నెలల పాటు ఉపాధి లభించనుంది. దీంతో బతుకమ్మ చీరల తయారీ కార్మిక కుటుం బాలకు ఉపాధి భరోసాగా మారనుంది.

### నాణ్యతకు పెద్దపీట...

మహిళలకు అందించే చీరల తయారీలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడబోమని అధికారులు తెలిపారు. నాణ్యమైన చీరలను నిర్ణీత సమ యంలో సిద్ధం చేసి మహిళలకు అందించేలా చర్యలు తీసుకుం టున్నారు. దీంతో బతుకమ్మ పండుగకు మహిళలకు కానుక అందడంతో పాటు సిరిసిల్ల చేనేత రంగానికి కూడా పెద్దఎత్తున ఉపాధి లభించనుంది.

# కరీంనగర్‌లో అర్ధరాత్రి పోలీసుల తనిఖీ

## శాంతిభద్రతల పరిరక్షణకు విస్తృత వాహన తనిఖీలు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :** శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం అర్ధరాత్రి భారీ ఎత్తున ఆకస్మిక నాకాబందీ, వాహన తనిఖీలు నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు రాత్రి 9:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ఈ తనిఖీలు కొనసాగాయి. కమిషనరేట్ పరిధిలోని కరీంనగర్ టౌన్, కరీంనగర్ రూరల్, హుజూరాబాద్ డివిజన్లలో ఉన్న ప్రధాన కూడళ్లు, పట్టణ ప్రవేశనిష్క్రమణ మార్గాలు, సున్నిత ప్రాంతాల్లో ఏకకాలంలో పోలీసులు ఈ ఆపరేషన్ చేపట్టారు. రంగంలోకి భారీ పోలీస్ బందోబస్తు: ఈ విస్తృత తనిఖీల్లో సుమారు 250 మందికి పైగా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు: అధికారులు: 3 మంది ఏసీపీలు, 15 మంది సీఐలు, 27 మంది ఎస్సైలు. సిబ్బంది: 54 మంది ఏఎస్సైలు/హెడ్ కానిస్టేబుళ్లు, 130 మంది కానిస్టేబుళ్లు, 6 మంది ట్రాఫిక్ సిబ్బంది. ప్రత్యేక దళాలు: ఎస్ ఏ టీ విభాగం నుంచి 6 మంది ఎస్సైలు, 18 మంది కానిస్టేబుళ్ల పాల్గొని తనిఖీలు వేగవంతం చేశారు. ప్రధాన కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు: కరీంనగర్ టౌన్: ఎన్టీఆర్ జంక్షన్, బోట్ జంక్షన్, బస్టాండ్, గీతాభవన్ సెంటర్, పద్మానగర్ జంక్షన్, ఆదర్శ్‌నగర్.

కరీంనగర్ రూరల్: బొమ్మకల్, తీగలగుట్టపల్లి, రేకుర్తి, అలుగునూర్, చింతకుంట, మానకొండూర్, గంగాధర. హుజూరాబాద్ డివిజన్: హుజూరాబాద్, పరకాల క్రాస్ రోడ్, కేశవపట్నం, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక. వాహన పత్రాలు, నంబర్ ప్లేట్ల క్షుణ్ణంగా పరిశీలన: తనిఖీల సందర్భంగా ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలతో పాటు అనుమానాస్పద వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్సులు, వాహన ధ్రువీకరణ పత్రాలు, నంబర్ ప్లేట్లను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, చట్టవిరుద్ధ కార్యకలాపాలు, మరియు అక్రమ రవాణాను అరికట్టడమే ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశమని పోలీసులు తెలిపారు.

## పిటిషనర్లతో
# మర్యాదగా మెలగాలి డిసిపి రామ్ రెడ్డి

**పోలీస్ స్టేషన్లో ఆకస్మికతనికి,వయోవృద్ధులకు ప్రాధాన్యత ఇవ్వాలి...**

**ఓడెల,ప్రభాతవార్త:** పెద్దపల్లి డీసీపీ శ్రీ రామ్‌రెడ్డి ఐపీఎస్ గురువారం ఓడెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణ, రిసెప్షన్ కౌంటర్, టెక్ టీమ్ విభాగాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లోని పలు కీలక రికార్డులు, కేసు డైరీలను పరిశీలించి సిబ్బంది పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశమైన డీసీపీ పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు, పిటిషనర్లతో సిబ్బంది మర్యాద పూర్వకంగా, సానుభూతితో వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా వయోవృద్ధులకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ, వారికి సముచిత గౌరవం ఇవ్వాలని, వారి ఫిర్యాదులు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాల ని ఆదేశించారు. అలాగే సిసిటిఎన్ఎస్.(క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్)లో కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటిక ప్పుడు ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానా న్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిసరా లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, స్టేషన్ రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని డీసీపీ ఆదేశించారు.ఈ ఆకస్మిక తనిఖీలో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ రావు, పోత్కపల్లి సబ్‌ఇన్‌స్పెక్టర్ సనత్ కుమార్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




# ట్రాఫిక్ రద్దీ
# నియంత్రణకు ప్రయోగాత్మక చర్యలు

**వారంరోజుల పాటు మార్పుల ప్రభావాన్ని పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు చేపట్టే చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతమైన విధానాలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో డీసీపీ రామ్‌రెడ్డితో కలిసి అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలోని అన్ని ప్రధాన జంక్షన్లను సమగ్రంగా అధ్యయనం చేసి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్న అంశాలను గుర్తించాలని తెలిపారు. రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాల్లో వన్‌వే, టూవే విధానాలను ప్రయోగాత్మకంగా అమలు చేసి కనీసం వారం రోజుల పాటు పరిశీలించాలని, అనంతరం వచ్చిన ఫలితాల ఆధారంగా తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అవసరమైన చోట ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికలను రూపొందించి నిబంధనలకు అనుగుణంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, పోలీసు, మున్సిపల్, రోడ్లు భవనాల శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రోడ్లపై పశువులు సంచరించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటి నియంత్రణకు చర్యలు చేపట్టాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం రద్దీ ప్రాంతాల్లో అవసరమైన మోలిక వసతులు, రహదారి మార్పులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రూపొందించే ప్రణాళికలను క్షేత్రస్థాయిలో పరిశీలి స్తూ వాటి అమలు ఫలితాలను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. సమీక్షలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, రోడ్లు భవనాల శాఖ ఈఈ భావ్ సింగ్, ట్రాఫిక్ పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆర్టీఐ అమలులో జాప్యం..! ..

**అధికారులపై చర్యలు తీసుకోవాలి ..**

**జిల్లా కలెక్టర్‌కు ఆర్టీఐ జిల్లా అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ వినతి**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టం కింద ప్రజలు కోరిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందించకుండా జాప్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు, చట్టంపై ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కోరుతూ ఆర్టీఐ జిల్లా అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 21 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ వినతిపత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న వ్యవహారాలపై ప్రజలకు సమాచారం తెలుసుకునే హక్కును కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. అయితే చట్టం అమల్లోకి వచ్చి రెండు దశాబ్దాలకు పైగా గడిచినా కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో చట్ట నిబంధనలపై సరైన అవగాహన లేకపోవడం, ఆర్టీఐ కింద దరఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత సమయంలో సమాచారం అందించకపోవడం వల్ల దరఖాస్తుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన వివరాలతో పాటు ప్రజా సమాచార అధికారి పేరు, హోదా, ఫోన్ నంబర్ తదితర వివరాలను ప్రజలకు కనిపించేలా ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ కొన్ని కార్యాలయాల్లో ఈ నిబంధనలను పాటించడం లేదని తెలిపారు. ఆర్టీఐ దరఖాస్తులను స్వీకరించడం, నిర్ణీత గడువులో సమాచారాన్ని అందించడం, చట్టంలోని మినహాయింపులు తదితర అంశాలపై అధికారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న పౌరుడికి సాధారణంగా నిర్ణీత గడువులో సమాచారం అందించాల్సి ఉంటుందని, సమాచారం అందకపోతే లేదా అసంతృప్తికరమైన సమాచారం అందితే మొదటి అప్పీల్ అధికారిని ఆశ్రయించే అవకాశం ఉందని, అక్కడ కూడా పరిష్కారం లభించకపోతే సమాచార కమిషన్‌ను ఆశ్రయించవచ్చని రవీందర్ తెలిపారు. ఉద్దేశపూర్వకంగా సమాచారం ఇవ్వకుండా జాప్యం చేసే ప్రజా సమాచార అధికారులపై చట్ట ప్రకారం జరిమానా విధించే అవకాశం ఉన్నప్పటికీ కొందరు అధికారులు నిబంధనలను పట్టించుకోకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సమాచారం కోరిన దరఖాస్తుదారులను వేధించడం, బెదిరించడం లేదా వారిపై అనవసర కేసులు పెట్టడం వంటి చర్యలకు పాల్పడకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రజలు చట్టబద్ధంగా కోరుతున్న సమాచారాన్ని అందించడం అధికారుల బాధ్యత అని, సమాచారాన్ని కోరినందుకు దరఖాస్తుదారులను ఇబ్బందులకు గురిచేయడం చట్టం ఉద్దేశానికే విరుద్ధమని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు అర్థమయ్యే విధంగా, సాధ్యమైన మేరకు ప్రాంతీయ భాషలో సమాచారం అందించాలని కోరారు. సమాచార హక్కు చట్టంపై మండల, జిల్లా స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి పౌరుడికి తన హక్కులపై అవగాహన కల్పించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో చట్టం అమలును పర్యవేక్షించేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అక్కపెల్లి రవీందర్ విజ్ఞప్తి చేశారు. చట్టం కేవలం పుస్తకాల్లో ఉండకుండా ప్రజలకు ఆచరణాత్మక హక్కుగా అందినప్పుడే దాని అసలు లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొనుగంటి రమేష్, పొనుగంటి రాఘవేంద్ర, నారెళ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు



## ప్రజల మోలిక వసతుల
# కోసం సీసీ రోడ్లకు శంకుస్థాపన

**ఓడెల,ప్రభాతవార్త:**ఓడెల మండల కేంద్రంలో గురువారం రూ.10 లక్షల ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ కనికి రెడ్డి సతీష్, ఉపసర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్, పాలకవర్గ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల మోలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో మండల కేంద్రంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దూలం సదానందం, సిరిగిరి రాజా రామ్ క్యాతం వెంకన్న సూత్రాల స్వామి ఇతర వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటికి నిప్పంటించేందుకు యత్నం..

**ఇద్దరు నిందితుల అరెస్ట్**

**ఎస్టీపీసీ,ప్రభాతవార్త:** ఇంటి గేట్‌కు నిప్పంటించి ఆస్తి నష్టం కలిగించేందుకు ప్రయత్నించిన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాం డ్‌కు తరలించారు.ఇందిరమ్మ కాలనీలో నివాసముండే మేకల వసంత కుమారుడు లవన్‌తో బండి సురేష్ అలియాస్ కోడి, ధర్మారపు సాయి చరణ్ అలియాస్ బన్నీకి జరిగిన గొడవ నేపథ్యంలో లవన్ ఇంటిని తగుల బెడతామని బెదిరించినట్లు పోలీసులు తెలిపారు.ఈ క్రమంలో అక్టోబర్ నాలుగో తేదీన ఇద్దరు నిందితులు ద్విచక్ర వాహనంపై లవన్ ఇంటి వద్దకు చేరుకుని అక్రమంగా ప్రహరీలోకి ప్రవేశించారు. అనంతరం ఇంటి చుట్టూ పెట్రోల్ పోసి, గేట్‌కు నిప్పంటించారు. మంటలను గమనించిన ఫిర్యాదు దారు, ఆమె కుమారుడు ఇంటి నుంచి బయటకు వచ్చి నిందితు లను ప్రశ్నించగా, వారు ద్విచక్ర వాహనంపై అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు బండి సురేష్, ధర్మారపు సాయి చరణ్‌లను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న యూనియన్ ని గెలిపించాలి

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జగిత్యాల డిపో వద్ద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆర్ టి సి యూనియన్ ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి, ఎస్ డబ్ల్యూయు టి డబ్ల్యూ యూ, ఎస్ డబ్ల్యూ ఎఫ్ లకు మద్దతుగా బాణం గుర్తుకే ఓటు వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న యూనియన్ గెలిపించాలని జగిత్యాల ఆర్టీసీ బస్ డిపో వద్ద ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు, ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య ,యూనియన్ గౌరవ అధ్యక్షులు బండ శంకర్ ,సీనియర్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్,కౌన్సిలర్ లు ప్రశాంత్ రావు తిరుమలయ్య,యూనియన్ నాయకులు పి. లక్ష్మణ్ చైర్మన్ ,ఏ .లక్ష్మణ్‌అధ్యక్షులు .నరేందర్ డిపో కార్యదర్శి ,బి. సుజాత డిపో మహిళా కార్యదర్శి , డిపో గ్యారేజ్ కార్యదర్శి ఎస్పీ రావు ,రాంజీ, మల్ల య్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసరి అనిల్,రేపల్లె హరి కృష్ణ, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బాగోజీ ముకేష్ కన్నా , తలారి రాజేష్,ప్రవీణ్ రావు ,జుంబర్తి శంకర్ , కైరీ అజయ్ గౌడ్ ,స్వామి రెడ్డి ,క్రాంతి , శ్రీనివాస్ ,యూనియన్ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతున్నలకు అండగా , ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**మేడిపల్లి/ భీమారం, ప్రభాతవార్త :**

రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం మేడిపల్లి మండలం పోరుమళ్ళ,వల్లంపల్లి, మేడిపల్లి, భీమారం పీఏసీఎస్ నూతనంగా ఎంపికైన అధ్యక్షుడు,పాలకవర్గ సభ్యుల అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడంతో పాటు రైతులకు సేవ చేయాలనే సంకల్పం ఉన్నవారికి బాధ్యతలు అప్పగించాలన్నదే ప్రభుత్వఉద్దేశమన్నారు. నూతన పాలకవర్గం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని సూచించారు. పీఏసీఎస్ ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర లభించేలా కొనుగోలు కేంద్రాల ద్వారా అండగా నిలవాలని సూచించారు.రైతును రాజుగా చేయాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఆది శ్రీనివాస్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఉచిత విద్యుత్, రైతుల పంటలకు మద్దతు ధర కల్పించే విధానాలకు బలమైన పునాది పడిందన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల ద్వారా రైతుల పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేసే విధానం అప్పట్లో ప్రారంభమైందని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ..2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసిందని, లక్షలాది రైతు కుటుంబాలకు దీని ద్వారా ప్రయోజనం చేకూరిందని తెలిపారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు ..500 బోనస్ ప్రకటించడం ద్వారా రైతులకు భరోసా కల్పించిందన్నారు.రైతులు పంటల విషయంలో మార్కెట్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వాణిజ్య పంటల సాగు వైపు కూడా దృష్టి సారించాలని సూచించారు. పశుసంపదను పెంపొందించుకోవడం ద్వారా రైతుల ఆదాయాన్ని మరింత పెంచుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. వర్షాభావం, వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి రైతులను అప్రమత్తం చేసేందుకు రైతు సదస్సులు నిర్వహించినట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆరుతడి పంటలు, శనగ, అలసంద వంటి పంటల సాగుపై రైతులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఎస్సారెస్పీ కాలువల పరిధిలోని రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతుల పంటలు ఎండిపోకుండా అవసరమైన నీటిని అందించేందుకు అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తున్నట్లు



తెలిపారు. విద్యుత్ వినియోగం పెరిగినప్పటికీ రైతులకు సాగునీటి కోసం అవసరమైన విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనివార్య కారణాలతో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో కోల్పోయిన సమయాన్ని కూడా భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.వరద కాలువ నిర్మాణం వల్ల నేడు ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. దూరదృష్టితో సాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. మిడ్‌మానేరు, ఎస్సారెస్పీ, వరద కాలువల ద్వారా ఈ ప్రాంతానికి సాగునీటి వనరులు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఉమ్మడి మేడిపల్లి మండల పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ఆది శ్రీనివాస్ తెలిపారు. అవసరమైన చోట బ్రిడ్జిలు, రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల పంటల నిల్వ కోసం అవసరమైన చోట గోదాముల నిర్మాణానికి కూడా ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు సంబంధించిన సమస్యలను పీఏసీఎస్ పాలకవర్గం తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.రైతులు కేవలం ఒకే పంటపై ఆధారపడకుండా వ్యవసాయంతో పాటు పశుపోషణను అభివృద్ధి చేసుకోవాలని ఆది శ్రీనివాస్ సూచించారు. పశుసంపదను పెంపొందించుకోవడం, వాణిజ్య పంటలను సాగు చేయడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ అడ్వైజర్ కమిటీ మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, పోరుమల్ల సింగిల్ విండో అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్, మేడిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు ఎడ్మల రాజేందర్ రెడ్డి, వల్లంపల్లి సింగిల్ విండో అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, భీమారం సింగిల్ విండో అధ్యక్షులు ఉరుమడ్ల లక్ష్మణ్, మేడిపల్లి మండల అధ్యక్షులు బద్దం రాజేందర్ రెడ్డి, భీమారం మండల అధ్యక్షులు నీరటి మల్లేశం సింగిల్ విండో డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు...

# జర్నలిస్టులు ప్రజల పక్షాన నిలబడి వార్తలు రాయాలి

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ

**మంథని ప్రభాతవార్త:**

జర్నలిస్టులు ప్రజల పక్షాన నిలబడి నిస్పక్షపాతంగా వార్తలు రాయాలని టీయూడబ్ల్యూజే(143)యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ అన్నారు. మంథని ప్రెస్ క్లబ్‌కు గురువారం ఆయన రాగా ఆయనను పాత్రికేయులు మర్యాద పూర్వకంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్పక్షపాతంగా, ప్రజల పక్షాన నిలబడి జర్నలిస్టులు వార్తలు రాయాలన్నారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. జర్నలిజం విలువలను, ప్రస్తుతం జర్నలిస్టులు ఎదుర్కుంటున్న సవాళ్లను, సమాజంలో జర్నలిస్టుల పాత్ర పై అల్లం నారాయణ వివరించడంతో పాటు జర్నలిస్టులకు తన విలువైన సూచనలు, సలహాలను అందజేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని ఎప్పటికప్పుడు వార్తలు రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలవాలని ఆయన సూచించారు. ఈ



కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంకరి ప్రకాష్, మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు జంజర్ల శంకర్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు బర్ల సంపత్, ప్రింట్, ఎలక్ట్రానిక్ విలేకర్లు రమేష్, లక్కాకుల నాగరాజు, కంది కృష్ణారెడ్డి, గంధం ఆంజనేయులు, బాసాని సాగర్, మహిమూద్‌ఖాన్, రాజు, లక్ష్మణ్, కిరణ్, మూగ శ్రీకాంత్, పెరుగు రాకేష్, ప్రదీప్, తిరుమలేష్‌లతో పాటు పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# యువ నాయకత్వంతో యాదవ సంఘాన్ని మరింత పటిష్టంగా ముందుకు

## అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్

## ముత్తారం మండల యాదవ సంఘం నూతన అధ్యక్షుడు చెల్కల జితేందర్ యాదవ్‌కు సన్మానం

**ముత్తారం, ప్రభాతవార్త:**

యువ నాయకత్వంతో ముత్తారం మండల యాదవ సంఘాన్ని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లాలని అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్ ఆకాంక్షించారు. ముత్తారం మండల యాదవ సంఘం నూతన అధ్యక్షుడు చెల్కల జితేందర్ యాదవ్‌ను గురువారం రామగిరి మండల కేంద్రంలో జిల్లా యాదవ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధవేణి రాజేందర్ యాదవ్‌లు జితేందర్ యాదవ్‌కు శాలువా కప్పి పూలమాలలతో



సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ నూతన అధ్యక్షుడి నాయకత్వంలో ముత్తారం మండలంలో సంఘాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని, యాదవుల సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. యువ నాయకుడిగా జితేందర్ యాదవ్‌కు మంచి భవిష్యత్ ఉందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఉడుత పర్వతాలు యాదవ్, మంథని మండల అధ్యక్షుడు పర్ష మోహన్ యాదవ్, గిరవేన రాములు యాదవ్, ఫకీరా యాదవ్, తిరుపతి యాదవ్, యుగేందర్ యాదవ్, కొడారి మల్లేశం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



# ఐఐటీ, నీట్ లో సత్తా చాటిన రైసింగ్ స్కూల్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**




ఐఐటీ, నీట్ నిర్వహించిన పరీక్షల్లో పట్టణం లోని రథాల పంపు లో గల రైసింగ్ పాఠశాల విద్యార్థులు ఆరవ తరగతి ఐఐటీలో సల్వా జైనబ్ శుభశ్రీ మొదటి ర్యాంకులో, శ్రీ హర్ష రెండవ ర్యాంకులో, నిద్వైత మూడవ ర్యాంకులో, ఆరవ తరగతి నీట్ పరీక్షలో ప్రియదర్శిని మొదటి ర్యాంకులో, ఏడవ తరగతి ఐఐటి లో మొదటి ర్యాంకు, హస్నిక రెండవ ర్యాంకు, సిహెచ్ నరేన్ మూడో ర్యాంకు, ఏ అక్షిత్, నీట్ పరీక్షలో మొదటి ర్యాంకు సమోర్వ తైబా, రెండవ ర్యాంకు ఉమేమా నవాజ్ లు ఉత్తీర్ణులైనట్లు పాఠశాల కరస్పాండెంట్ కుడేలు రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొంటేనే వారి ప్రతిభా పాఠవాలు ప్రదర్శించే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ నిఖిత, డైరెక్టర్స్, చిప్ప మోహన్, శానాజ్ బేగం పాల్గొన్నారు.

# గర్భిణికి రక్తదానం చేసిన యువకుడు

**బక్కురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**

**భీమారం, ప్రభాతవార్త:**




మల్యాల మండలం ఓగులాపురం గ్రామానికి చెందిన రచన అనే గర్భిణికి అత్యవసర సమయంలో రక్తదానం చేసి భీమారం మండలానికి చెందిన పల్లి వంశీ మానవత్వాన్ని చాటుకున్నారు. పురిటి నొప్పులతో జగిత్యాలలోని మాతా శిశు ఆస్పత్రిలో చేరిన ఆమెకు అత్యవసరంగా రక్తం అవసరమని వైద్యులు సూచించారు.దీంతో కుటుంబ సభ్యులు బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్‌ను సంప్రదించగా, ఆయన సూచన మేరకు పల్లి వంశీ స్పందించి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసిన పల్లి వంశీని బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్, ఆస్పత్రి సిబ్బంది, గ్రామస్థులు, పలువురు నాయకులు అభినందించారు

# చింతకింది నరసయ్య 37వ వర్ధంతి వేడుకలు



**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో ప్రజా ఉద్యమ నాయకుడు, మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు కామ్రేడ్ చింతకింది నరసయ్య 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్, రాజయ్య, రాజన్న ప్రజా చైతన్య గీతాలను ఆలపించారు. నరసయ్య ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చెరుకూరి రాజేశం, మండల అధ్యక్షుడు మునుగూరి హనుమంతు, చింతకింది చంద్రశేఖర్, ఎద్దండి భూమయ్య, ఎదులాపురం గంగారాజం, పిట్టల నారాయణ, ఎదులాపురం దుబ్బరాజం, గాజ దేవదాసు, ఎదులాపురం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా.. బొగ్గుల సారయ్య..



**జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం మేజర్ గ్రామపంచాయితీ చెల్పూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి ప్రభుత్వం నిర్వహించిన ఎన్నికలు సజావుగా జరిగాయి. సహకార సంఘంలో గంగపుత్రులు, ముదిరాజ్‌లు 217 మంది సభ్యులు ఉండగా, వారికి రాష్ట్ర ప్రభుత్వ సహకార సంఘాల అధికారుల ఆదేశాల ప్రకారంగా జిల్లా సహకార సంఘం అధికారులు ఎన్నికల అధికారిగా కరణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికలు జరిగి, 9మంది డైరెక్టర్లను ఎన్నుకోగా, గురువారం ఆ తొమ్మిది డైరెక్టర్ల నుండి సంఘం అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.హుజురాబాద్ మండలం అతిపెద్ద మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చెల్పూర్‌లో గత 15రోజులుగా ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల ప్రచారహోరులో 21మంది అభ్యర్థులు నామినేషన్ వేసి చేపలు వర్షకాలంలో మురుగునీటికి ఏవిధంగానైతే ఎదురు ఈదుతాయో.. సంఘంలో పోటి చేసిన అభ్యర్థులు పడరాని పాట్లు పడ్డారు. ఎట్టకేలకు హుజురాబాద్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కర్ణాకర్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రత చర్యలు చేపట్టారు. ఈ ఎన్నికలలో 9మంది డైరెక్టర్లు భారీ మెజార్టీతో గెలుపొందారు. 9మంది డైరెక్టర్‌లను అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మూడు పోస్టులకు నామినేషన్లు అధికారులు కోరగా, 9మందిలో ముగ్గురు మాత్రమే నామినేషన్‌లు వేయడంతో ఎలాంటి పోటీ లేకుండా సంఘం అధ్యక్షుడిగా బొగ్గుల సారయ్య, ఉపాధ్యక్షులుగా గొడుగు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఈర్ల రాజులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కరణ్‌కుమార్ వెల్లడించారు. సంఘం డైరెక్టర్‌లుగా గొడుగు సమ్మయ్య, సందిరి ప్రదీప్, కంచం కిరణ్, తిప్పరవేని చందు, బండారి శ్రీనివాస్, బండారి రాకేష్‌లు ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమానికి చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మత్స్య పారిశ్రామిక సంఘం మాజీ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ పొలంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, గ్రామానికి చెందిన పలువురు కుల సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు సంఘం నాయకులతో పాటు డైరెక్టర్‌లను పూలమాలలు, శాలువాల తో ఘనంగా సత్కరించారు. ప్రశాంత వాతవారణంలో ఎన్నికలు జరుపుకున్న మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులకు ఆయన పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దపల్లిని టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు

### అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు.. 80 గ్రామాలకు టీబీ ముక్త్ గ్రామాల సర్టిఫికెట్ల పంపిణీ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** టీబీ నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎంపికైన 80 టీబీ ముక్త్ గ్రామాలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ టీబీని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. 2 వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రాత్రివేళల్లో చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్నవారిని వెంటనే గుర్తించి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు చేయించేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. టీబీ నిర్ధారణ అయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, మందులు సకాలంలో అందేలా చూడాలని, రోగులు చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా వైద్యుల సూచనల మేరకు పూర్తిస్థాయిలో మందులు వినియోగించేలా ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు. 80 గ్రామాలు టీబీ ముక్త్ గ్రామాలుగా ఎంపిక కావడం అభినందనీయమని, వాటిని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన గ్రామాలను కూడా టీబీ రహిత గ్రామాలుగా మార్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో టీబీ అనుమానితులను గుర్తించి పరీక్షలకు పంపించాలని సూచించారు. టీబీపై ఉన్న అపోహలను తొలగించి బాధితులకు కుటుంబం, సమాజం నుంచి సహకారం అందేలా అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ వై. పవిత్ర, జిల్లా టీబీ నియంత్రణ విభాగం అధికారి కె.వి. సుధాకర్ రెడ్డి, రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు రాజగోపాల్, వైద్య సిబ్బంది, వివిధ మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, టీబీ రహిత గ్రామాల సర్పంచులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో పోలీసుల విస్తృత వాహనాల తనిఖీలు

### 115 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, 42 వాహనాలు సీజ్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :** శాంతిభద్రతల పరిరక్షణ, రహదారి ప్రమాదాల నివారణే ధ్యేయంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం రాత్రి పోలీసులు విస్తృతంగా నాకాబందీ (వాహనాల తనిఖీలు) నిర్వహించారు. టౌన్, రూరల్, హుజూరాబాద్ డివిజన్లలోని ప్రధాన కూడళ్లు, జాతీయ రహదారులపై ఏకకాలంలో చేపట్టిన ఈ తనిఖీల్లో మొత్తం 4,265 వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించి మద్యం తాగి వాహనాలు నడిపిన 115 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 42 వాహనాలను సీజ్ చేయగా, 133 స్పాట్ చలాన్ల ద్వారా రూ. 66,135, అలాగే 126 వాహనాల పెండింగ్ చలాన్ల ద్వారా రూ. 50,300 జరిమానా వసూలు చేశారు. వీటితో పాటు 81 మంది అనుమానితులను వేలిముద్రల ఆధారంగా తనిఖీ చేసినట్లు పోలీసులు తెలిపారు. డివిజన్ల వారీగా కరీంనగర్ టౌన్ పరిధిలో 29 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, 37 వాహనాల సీజింగ్ జరగ్గా.. రూరల్ పరిధిలో 40 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, హుజూరాబాద్ డివిజన్‌లో అత్యధికంగా 46 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. మద్యం తాగి వాహనాలు నడిపినా, రహదారి నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ సీపీ గౌష్ ఆలం హెచ్చరించారు. ప్రయాణికులు తప్పనిసరిగా వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని కోరారు. నేరాల నియంత్రణకు ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.



## వైద్య విద్యార్థులకు మోలిక వసతులు కల్పించాలి

### వైద్య విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దు

### ప్రభుత్వం స్పందించి మెడికల్ కళాశాల వసతి గృహాలను త్వరగా పూర్తి చేయాలి మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** వైద్య విద్యార్థుల ను ఇబ్బందుల కు గురి చేయకుండా వెంటనే మౌలిక వసతులు కల్పించాలనీ వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల పట్టణం లోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో మాజీ మంత్రివర్యులు, బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్, బీ ఆర్ ఎస్ ఎస్ నాయకులతో కలిసి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ. సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ విద్యా, వైద్య భారత రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక హక్కుల్లో భాగం.. ప్రతి పౌరుడికి అందించడం ప్రభుత్వ బాధ్యత.. ఉమ్మడి రాష్ట్రంలో విద్యా, వైద్యంలో వివక్ష చూపడంతో తెలంగాణ ఉద్యమ నాయకుడిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం మొదటి ప్రాధాన్యతతో ఉమ్మడి రాష్ట్రంలో 261 గురుకులాలు ఉండగా, అందరికీ విద్యా నందించాలనే సంకల్పంతో కేసీఆర్, 652 గురుకులాలు అదనంగా ప్రారంభించారు. వైద్య సదుపాయాల కల్పన కోసం జిల్లా కో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారు. జగిత్యాల జిల్లా ఏర్పడి పదేళ్లు గడుస్తున్నది..అధికారిక వికేంద్రీకరణ..ప్రాథమిక సదుపాయాల కల్పన కోసం పది జిల్లాలను కెసిఆర్ 33 జిల్లాలుగా ఏర్పాటు చేశారు.జిల్లాల ఏర్పాటు తో ప్రతి జిల్లా లో మెడికల్ కళాశాల మంజూరు చేసే అవకాశం లభించడంతో పాటు, కళాశాలలు సైతం మంజూరు చేశారు.మెడికల్ కళాశాలల ఏర్పాటు తో వైద్య విద్య తో పాటు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ఏర్పాటు కు అవకాశం కలిగింది.ఎమ్మెల్యే సంజయ్ రేవంత్ రెడ్డి కి దత్త పుత్రుడిని అని చెప్పుకుంటారు..పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ పేరి టమెడికల్ కళాశాల కు బయటి వారిని లోపలికి..లోపలివారిని బయటకు అనుమతించకుండా నిర్బంధిస్తున్నారు.మెడికల్ కళాశాల వెళ్ళేందుకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదు..మెడికల్ కళాశాల విద్యార్థులు ఎమ్మెల్యేకు, కలెక్టర్ కు విజ్ఞప్తి చేసినా స్పందన లేదు. విద్యార్థులు నిరసన చేయాడం పై ఎమ్మెల్యే సిగ్గు తో తల దించుకోవాలి..విద్యార్థులకు వసతులు కల్పన లో కలెక్టర్ కు బాధ్యత లేదా.. 24 గంటల నుండి మెడికల్ కళాశాల విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.కలెక్టర్ తక్షణమే విద్యార్థులతో మాట్లాడి, వసతుల కల్పనకు కృషి చేయాలి.. జగన్నాథ్ పూర్ నుండి బోర్నపల్లి కి రూ.18 కోట్లు మంజూరు చేయించిన.పార్లమెంట్ ఎన్నికల ముందు సమీక్ష నిర్వహించి, డబుల్ బెడ్రూం ఇళ్లలో వసతుల కల్పనకు నిధుల మంజూరుకు కృషి చేసిన.ప్రస్తుతం జగిత్యాల లో చేపట్టే ప్రతి పని కేటీఆర్ మంత్రిగా మంజూరు చేసిన నిధులతోనే చేపడుతున్నారు.రేవంత్ రెడ్డి దత్త పుత్రుడిగా ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క రూపాయి మంజూరు చేయించలేదు.మెడికల్ కళాశాల విద్యార్థుల నిరసనకు బీ ఆర్ ఎస్ పార్టీ తరపున సంఘీభావం తెలుపుతున్నాం.. తక్షణమే విద్యార్థుల సమస్యలు పరిష్కరించనీ పక్షంలో ప్రత్యక్షంగా బీ ఆర్ ఎస్ పార్టీ తరపున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని హెచ్చరించారు.సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరిచరన్ రావు, అయిల్నేని వెంకటేశ్వర రావు, మున్నా, వొళ్ళం మల్లేశం, పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి శీలం ప్రవీణ్, దేవేందర్ నాయక్, రాగుల ప్రదీప్, తాటిపర్తి దేవేందర్ రెడ్డి,కళ్లేపల్లి దుర్గయ్య, పుప్పాల అశోక్ ధర రమేష్ బాబు నక్క జీవన్, శీలం సురేందర్, ప్రవీణ్ కుమార్,గాజుల శ్రీనివాస్, ప్రణయ్,వెంకట్ రెడ్డి,అభి, మామిడిపల్లి మహిపాల్ పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కంతి మోహన్‌రెడ్డి నియామకం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది కంతి మోహన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా కంతి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తూ, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కంతి మోహన్‌రెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.



## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బైండ్ల శ్రీకాంత్‌కు సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన బైండ్ల శ్రీకాంత్‌ను మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ, పార్టీ కార్యకర్తలను సమన్వయపరుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గజంగి నందయ్య, మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొడిమ్యాల దీపక్ రాజ్, ఇబ్రహీంపట్నం



యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్లూరి సాగర్, ఫిషర్మెన్ మండల అధ్యక్షుడు మగ్గిడి నందం, తిమ్మాపూర్ మాజీ ఉపసర్పంచ్ సల్ల సునీల్, ఎన్ఎస్‌యూఐ కార్యదర్శి చీమల రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కనుక దినేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కళ్లెం శ్రీనివాస్, మల్లేష్, జయకర్, పిట్టల వెంకటేష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా తోకల రాజు ఎన్నిక

మల్లాపూర్ ప్రభాతవార్త :

మత్స్య శాఖ పరిధిలోని మొగిలిపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన పాలకవర్గ ఎన్నికలు స్థానిక సంఘ భవనంలో ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఈ ఎన్నికల్లో సంఘ నూతన అధ్యక్షుడిగా తోకల రాజు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్ అనూష అధికారికంగా ప్రకటించారు.అలాగే సంఘ ఉపాధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్, కార్యదర్శిగా బొల్లి నర్సయ్య ఎన్నికయ్యారు. పాలక మండలి డైరెక్టర్లుగా (సభ్యులుగా):గడ్డం పెద్ద రమేష్, తోకల శివద్యుబాక గణేష్, దుబాక రమేష్,బొల్లి చంద్రశేఖర్,బొల్లి మాణిక్యంఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారని,



ఎన్నికల ప్రక్రియ అంతా ప్రశాంతంగా పూర్తయిందని ఆమె వివరించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి స్థానిక సభ్యులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు

## పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా అండగా సీఎం రిలీఫ్

ఫండ్‌వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) ఆర్థికంగా అండగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం మెట్‌పల్లి పట్టణంలోని వెంకటేరెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రితో కలిసి 165 మంది లబ్ధిదారులకు రూ.59,87,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ.. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం



చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్, 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ యాదవ్, మూడో వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్,కాంగ్రెస్ నాయకులు బత్తుల భరత్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా పట్టా చేసుకున్నాడు న్యాయం చేయండి

మల్లాపూర్ ప్రభాతవార్త



:మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన వన్నెల దాస్ శాంతారామ్ అనే వ్యక్తి 217/2/1 సర్వే నెంబర్ లోని ఎకరం 14 గుంటల తన భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నాడని సంబంధిత అధికారులు తనకు న్యాయం చేయాలని రత్నాపూర్ గ్రామానికి చెందిన గంగోని మల్లేష్ అనే రైతు అధికారులను వేడుకుంటున్నాడు. తనకు మాదిరిగానే గ్రామానికి చెందిన మరికొంతమంది భూమిని అక్రమంగా పట్టా చేసుకొని ప్రభుత్వం నుండి అందే రైతుబంధును పొందుతున్నాడని, రెవిన్యూ అధికారుల విచారణలో కూడా అక్రమంగా పట్టా చేసుకున్నట్లు ఒప్పుకొని సంవత్సరాలు గడుస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన చెందాడు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన సాదా బై నామ లతో చాలామంది రైతుల భూములను అక్రమంగా పట్టాలు చేసుకుని హరిగోశ పెడుతున్నాడని, అందులో తాను సైతం ఒక్కడినని అధికారులు తనకు న్యాయం చేయాలని ఇలాంటి అక్రమార్కులపై దృష్టి సారిస్తూ సామాన్య రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. కాగా ఇదే విషయమై సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో సైతం అధికారులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు మల్లేష్ తెలిపారు.

## జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ప్రవీణ్

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త



:జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా వేంపేట గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ నియమితులవగా.. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య,వెలమ కార్పొరేషన్ చైర్మన్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర పీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావుల చేతుల మీదుగా ప్రవీణ్ కుమార్ నియామక పత్రాన్ని గురువారం అందుకున్నారు.ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడుతూ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన ఫలితం జిల్లా స్థాయిలో కీలక బాధ్యత దక్కిందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఈసందర్భంగా ప్రవీణ్ కుమార్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలుపగా.. జిల్లా స్థాయిలో పార్టీ వాణిని బలంగా వినిపిస్తూ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ప్రవీణ్ కుమార్ తెలిపారు.






జగిత్యాల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా కొమిరెడ్డి లింగారెడ్డి నియామకం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా కొమిరెడ్డి లింగారెడ్డిని నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నందయ్య మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ సూచనల మేరకు పార్టీ కార్యక్రమాలను కొమిరెడ్డి లింగారెడ్డి ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను పాటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని లింగారెడ్డికి సూచించారు.

## ఇబ్రహీంపట్నంలో నేడు ముందస్తు బతుకమ్మ సంబరాలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర పుష్ప పండుగ బతుకమ్మ సంబరాలు ఇబ్రహీంపట్నం మండలంలో నేడు ముందస్తుగా ఘనంగా నిర్వహించేందుకు విద్యాసంస్థలు సిద్ధమయ్యాయి.మండలంలోని వివిధ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను కొలుస్తూ సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించనున్నారు. కాకతీయ విద్యాలయం, మోడల్ స్కూల్, హైస్కూల్, జూనియర్ కళాశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు పండుగ ప్రాధాన్యతను తెలియజేయడమే ఈ వేడుకల ఉద్దేశమని వారు పేర్కొన్నారు.

## పర్సనలైజ్డ్ డే సందర్భంగా నిత్యావసర సరుకుల పంపిణీ

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్సనలైజ్డ్ డే సందర్భంగా పలువురు అవసరార్థులకు గురువారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్ముల శ్రీనివాస్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ క్యాషియర్ జోగ జగదీశ్వర్, ప్రోహర్ తుకారం, ఆల్‌రౌండర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపేటలో బీజేపీకి షాక్.. ! కాంగ్రెస్‌లోకి కీలక నేతలు

జువ్వాడి నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో చేరి

మల్లాపూర్ ప్రభాతవార్త:



మండలంలోని రాఘవపేట గ్రామంలో బీజేపీకి చెందిన పలువురు నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీజేపీ ఐటీ సెల్ కోకన్వీనర్ అడపా రమేష్, గడ్డం శేఖర్, అడబాల అజయ్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కోరుట్ల కాంగ్రెస్ ఇన్‌చార్జ్, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వడి నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, రాఘవపేట అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నూతనంగా పార్టీలో చేరిన వారికి స్వాగతం పలికారు.

## అసభ్యకర వీడియోలు చూసినా,షేర్ చేసినా కేసులు

**.తంగళ్లపల్లి,ప్రభాతవార్త**

..ఇన్‌స్టాగ్రామ్‌లో చైల్డ్ పోర్నోగ్రఫీ వీడియోలు వీక్షి ంచి, డౌన్‌లోడ్, షేర్ చేసినందుకు తంగళ్లపల్లి మండలంలో ఇద్దరు వ్యక్తులపై ఐటీ యాక్ట్ ప్రకారం రెండు కేసులు నమోదు చేసినట్లు సిరిసిల్ల రూరల్ సీఐ కే. నాగేశ్వరరావు తెలిపారు. ఎస్సై సిరిసిల్ల అశోక్ కేసులు నమోదు చేశారన్నారు.చిన్నపిల్లలకు సంబంధించిన అసభ్యకర వీడియోలు చూసినా, డౌన్‌లోడ్ చేసినా, వ్యక్తిగతంగా షేర్ చేసినా వారి ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐ పి) ఆధారంగా కేసులు నమోదవుతాయని హెచ్చరించారు.సోషల్ మీడియా లీగల్ టీం ఇలాంటి వీడియోలను గుర్తించి పోలీసులకు సమాచారం ఇస్తుందని, ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు.

## ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలంలోని దాచారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు.బకార్యక్రమంలో సర్పంచ్ కుడుముల రేణుక,ఉపసర్పంచ్ అనిత,ప్రధానోపాధ్యాయులు బాలగౌడ్,ఉపాధ్యాయులు స్వప్న,శ్రీనివాస ,రంజీష్,సహజ,హారిక,బీజేపీ నాయకురాలు దివ్య,గ్రీన్‌కో సోలార్ సంస్థ ప్రతినిధులు,మహిళలు విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీబీరహిత గ్రామంగా గోపాల్ పల్లె

**ముస్తాబాద్ ప్రభాత వార్త**



:టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాకలెక్టర్ కార్యాలయంలో ముస్తాబాద్ మండలం గోపాల్ పల్లె గ్రామానికి టీబీరహిత గ్రామంగా తీర్చిదిద్దినందుకు ప్రశంస పత్రంలభించింది. గురువారం గ్రామసర్పంచ్ భూక్యాసునీత చేతుల మీదుగా ఈ ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ జిల్లాను టీబీ రహిత జిల్లాగా మార్చాలని వైద్యులకు,సిబ్బందికి,గ్రామ సర్పంచ్ లకు సూచించారు.టీబీ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సృష్టం చేశారు.టీబీ రోగులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వైద్యం,మందులు,ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ భూక్యా సునీత,గురుబాబు,జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్,వైద్యులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్ల మగ్గంపై దుబాయ్ రాజకుటుంబం

### అంతర్జాతీయ వేదికపై తెలంగాణ చేనేత వైభవం!

దుబాయ్ పాలకులకు కానుకగా సిరిసిల్ల నేత కార్మికుడి అపూర్వ కళాఖండం బతుకమ్మ వేడుకల్లో ప్రత్యేక ఆకర్ష

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త తెలంగాణ చేనేత కళకు అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గుర్తింపు లభించనుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన నేత కార్మికుడు వెల్ది హరి ప్రసాద్ తన అద్భుతమైన నైపుణ్యంతో దుబాయ్ రాజకుటుంబ సభ్యుల చిత్రాలను సంప్రదాయ మగ్గంపై నేస్తూ రూపొందించిన ప్రత్యేక శాలువా ఇప్పుడు దుబాయ్‌లో జరగనున్న బతుకమ్మ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

దుబాయ్ రాజకుటుంబంపై ఉన్న అభిమానంతో హరి ప్రసాద్ సుమారు 15 రోజులపాటు శ్రమించి ఈ అపూర్వ కళాఖండాన్ని రూపొందించారు. సాధారణంగా చీరలు, శాలువాలు, డిజైన్లను రూపొందించే సిరిసిల్ల మగ్గంపై దుబాయ్ రాజకుటుంబ సభ్యుల ముఖచిత్రాలను నేయడం ఒక అరుదైన ప్రయోగంగా నిలిచింది.

### ముగ్గురు రాజకుటుంబ ప్రముఖుల చిత్రాలు ఈ ప్రత్యేక శాలువాపై...

దుబాయ్ పాలకుడు షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్

దుబాయ్ యువరాజు షేక్ హమ్దాన్ బిన్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్‌దుబాయ్ ఉప పాలకుడు షేక్ మక్తూమ్ బిన్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్‌వీరి ముగ్గురి చిత్రాలను నూలుపోగులతో అద్భుతంగా ఆవిష్కరించారు. సూక్ష్మమైన ముఖ కవళికలు సైతం స్పష్టంగా కనిపించేలా రూపొందించిన ఈ శాలువా సిరిసిల్ల నేత కళాకారుల సృజనాత్మకతకు నిదర్శనంగా నిలుస్తోంది.



దుబాయ్‌లో ఈ నెల 11న జరగనున్న ఈటిసిఎ బతుకమ్మ వేడుకల్లో ఈ ప్రత్యేక కళాఖండాన్ని ప్రదర్శించనున్నారు. అనంతరం దుబాయ్ రాజకుటుంబానికి ఈ శాలువాను ప్రత్యేక కానుకగా అందించేందుకు ఈటిసిఎ ప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నారు.తెలంగాణ నుంచి దుబాయ్‌కు వెళ్లిన లక్షలాది మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న దుబాయ్ పాలక కుటుంబంపై గౌరవం, అభిమానానికి ప్రతీకగా ఈ కానుకను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణకు చెందిన ప్రముఖ నాయకులు, సామాజికవేత్తలు, కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సిరిసిల్ల నేత కార్మికుడు రూపొందించిన ఈ కళాఖండం ప్రత్యేకంగా ప్రదర్శించబడటం ద్వారా తెలంగాణ చేనేత కళకు అంతర్జాతీయ వేదికపై మరింత గుర్తింపు లభించనుంది.మగ్గంపై నేసిన నూలుపోగులు.. దుబాయ్ రాజకుటుంబంపై అభిమానానికి ప్రతిరూపంగా మారాయి. సిరిసిల్ల నేత కళ నుంచి దుబాయ్ రాజకుటుంబానికి చేరుతున్న ఈ అపూర్వ కానుక తెలంగాణ కళా వైభవానికి మరొక చిరునామాగా నిలవనుంది.

# పక్కాప్రణాళికతో వైద్య సిబ్బంది కృషి చేయాలి

**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త :**



పల్లెలను క్షయ రహితంగా తీర్చిదిద్దేందుకు వైద్య సిబ్బంది పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ పిలుపునిచ్చారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాను టీబీ రహితంగా మార్చేందుకు వైద్యాధికారులు, సిబ్బంది సమష్టిగా పనిచేయాలన్నారు. సిరిసిల్ల, వేములవాడ పురపాలక సంఘాలతో పాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో టీబీ లక్షణాలున్న వారిని గుర్తించి, సమీప ఆసుపత్రులలో నిర్ధారణ పరీక్షలు చేయించాలని ఆదేశించారు. బాధితులకు సరైన వైద్యం, మందులతో పాటు ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం అందేలా మూడాలన్నారు. వ్యాధి పూర్తిగా నయమయ్యేంత వరకు నిరంతరం పర్యవేక్షి ంచాలని స్పష్టం చేశారు. అనంతరం క్షయ రహిత పంచాయతీలుగా ఎంపికైన 20 గ్రామాల సర్పంచులు, వైద్య సిబ్బందికి కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగతా గ్రామాలనూ తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా 20 మంది బాధితులకు పోషకాహార కిట్లు పంపిణీ చేసి, టీబీ నివారణపై ప్రతిజ్ఞ చేయించారు.ఎంపికైన పంచాయతీలు ఇవే..బోయినపల్లి మండలంలోని రామన్నపేట, దేశాయిపల్లి, శాభాష్‌పల్లి; ఇల్లంతకుంట మండలంలోని కిష్టారావుపల్లె, ఆరెపల్లి; గంభీరావుపేట మండలంలోని హీరాలాల్ తండా, పొన్నాలపల్లి; కోనరావుపేట మండలంలోని గొల్లపల్లి, శివంగాలపల్లి, మర్తన్నపేట; ముస్తాబాద్ మండలంలోని గోపాలపల్లి; రుద్రంగి మండలంలోని రూప్లానాయక్ తండా, సర్పంచ్ తండా; తంగళ్లపల్లి మండలంలోని పాపయ్యపల్లి; వీర్నపల్లి మండలంలోని బాబాయి చెరువు తండా, బావుసింగ్ నాయక్ తండా, ఎర్రగడ్డ తండా, జవహర్‌లాల్ నాయక్ తండా; వేములవాడ రూరల్ మండలంలోని అచ్చన్నపల్లి; ఎల్లారెడ్డిపేట మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామాలు క్షయ రహిత పంచాయతీలుగా ఎంపికయ్యాయి.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, వివిధ పీహెచ్‌సీల వైద్యులు, సర్పంచులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

## వైద్యానికి రూ.2 లక్షల ఎల్ వో సి అందజేత

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని వెల్జీపురం గ్రామానికి చెందిన కంకణాల లక్ష్మారెడ్డి వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరైంది.అనారోగ్యంతో చికిత్స పొందుతున్న లక్ష్మారెడ్డి ఆర్థిక పరిస్థితిని గ్రామ కాంగ్రెస్ నాయకులు మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే సిఫారసుతో ముఖ్యమంత్రి సాయనిధి ద్వారా రూ.2 లక్షల ఎల్ఓసీ ని గ్రామ సర్పంచ్ నవీన్ కుమార్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సర్పంచ్ నాయిని నవీన్ కుమార్,ప్యాక్స్ డైరెక్టర్ గుండ వెంకన్న,కంకణాల నరేష్ రెడ్డి,బాధితుడు లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్ పంపిణీ

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**



తంగళ్ళపల్లి మండలం కస్బెకట్కూరు గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో బొమ్మవరం శ్రీనివాసరావు, సంధ్య ల తండ్రి దివంగత బొమ్మవరం మాధవరావు జ్ఞాపకార్థం 50 మంది విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్ పంపిణీ చేశారు.ఉప సర్పంచ్ జూపల్లి అజయ్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫామ్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం,గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్,ప్రభుత్వ సాధారణ వైద్యశాల సిరిసిల్ల ఆధ్వర్యంలో గురువారం టెక్స్ టైల్ పార్క్ లో కార్మికులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ కె. పున్నంచందర్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పని ఒత్తిడి, ఆర్థిక, కుటుంబ సమస్యలు, నిద్రలేమి, ఆందోళన వంటివి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయన్నారు.విచారం, చిరాకు, నిద్ర, ఆకలిలో మార్పులు, ఏకాగ్రత లోపం వంటి లక్షణాలను నిరక్ష ్యం చేయకుండా తొలిదశలోనే నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు.క్రమం తప్పకుండా వ్యాయామం, పోషకాహారం,తగినంత నిద్ర,వ్యసనాలకు దూరంగా ఉండటం,కుటుంబ సభ్యులతో సమస్యలను పంచుకోవడం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కండేయులు,సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## పోలాస శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంలో దుర్గ శరన్నవరాత్రోత్సవాలు

**జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:**

దసరా నవరాత్రి ఉత్సవాళ్ళో భాగంగా భక్తులు దుర్గ దేవిని దర్శించుకుని పునీతులు కండీ అని పొలాస 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితమాత ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప సూచించారు.జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామంలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత దేవాలయంలో శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూపమ్మ సత్తయ్య తెలిపారు.శ్రీమాన్ శ్రీ నంభి వేణుగోపాలాచార్య కౌశిక మంగళాశాసనములతో, బ్రహ్మశ్రీ తిగుళ్ల విష్ణు శర్మ గా ఆశీస్సులతో ఈనెల 11 ఆదివారం నుండి ఈనెల 20 మంగళవారం వరకు 108 శ్రీచక్ర సహిత శ్రీ లలితాదేవి శరన్నవరాత్రోత్సవాలు నిర్వహించబడుతాయని ఆమె పేర్కొన్నారు.ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రతినిత్యం కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణము, మణిద్వీప వర్ణన పారాయణం జరుగుతుందని, ఉ 930 , సా 530 నొలకు పూజా కార్యక్రమం ప్రారంభమవుతుందని స్వరూప తెలిపారు. ప్రతిరోజు 12:15 నొలకు నక్షత్ర హారతి, అన్న ప్రసాదం కలదని ఆమె అన్నారు.ఈనెల 11ఆదివారం బాలా త్రిపుర సుందరీ అలంకరణ, గౌరిపూజ, దీక్షా మాలాధారణ కార్యక్రమం ఘనంగా ఉంటుందని 12న గాయత్రీదేవి అలంకరణ, రుద్రాభిషేకం, బిల్వార్చన ఉంటుందన్నారు.13న అన్నపూర్ణాదేవి అలంకరణ, హరిద్రా గణపతి పూజ, చామంతి కార్చఈనెల 14మహాచండీ



దేవి, శాకంబరి అలంకరణ,15లలితా త్రిపుర సుందరీదేవి అలంకరణ, చండీ హవనం, బోనాల పండుగదీపోత్సవంఈనెల 16 సరస్వతీదేవి అలంకరణ, సామూహిక సరస్వతి పూజ, సామూహిక కుంకుమార్చన ఉంటుందన్నారు.17న మహాలక్షీ ్మ దేవి అలంకరణ, జీవనలక్షి ్మ, బతుక1్మ8న దుర్గాదేవి అలంకరణ, సామూహిక కుమారి పూజ, వసంతోత్సవము కార్యక్రమం ఉంటుందన్నారు.19న మహిషాసుర మర్దిని దేవి అలంకరణ, సామూహిక సువాసిని పూజ,20న రాజరాజేశ్వరి దేవి అలంకరణ, అపరాజిత శమీపూజ, దీక్ష విరమణ ఉంటుందని వివరించారు.ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని స్వరూప కోరారు.

## బీర్ పూర్ మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**బీర్ పూర్ ప్రభాత వార్త.**

గోదావరి పుష్కరాల నేపథ్యంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ బీర్పూర్ మండలంలోని రంగసాగర్, మంగేలా, కమ్మనూరు, చిత్రవేణిగూడెం, రేకులపల్లి గ్రామాల్లో పర్యటించి పుష్కర ఘాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుద్ధం, విద్యుత్, మరుగుదొడ్లు, రహదారులు, భద్రత తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మంగేలా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం బీర్పూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 20 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 9 లక్షల 36 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్య సమయంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.రైతుల వినతి మేరకు పంటలకు సాగునీరు అందించేందుకు రోల్లవాగు ప్రాజెక్టు షెట్టర్లను ఎమ్మెల్యే ఓపెన్ చేశారు. రోల్లవాగు ప్రాజెక్టు పూర్తికి నిరంతరం కృషి చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పనులకు రూ.30 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ముంపునకు గురవుతున్న 827 ఎకరాల అటవీ భూమికి ప్రత్యామ్నాయంగా 827 ఎకరాల రెవెన్యూ భూమిని అటవీ శాఖకు కేటాయించినట్లు చెప్పారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో అటవీ అనుమతుల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని, అనుమతులు వచ్చిన అనంతరం కేంద్రానికి రూ.7 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.రోల్లవాగు విషయంలో మాజీ ప్రజాప్రతినిధులు చేసిన విమర్శలపై స్పందించిన ఎమ్మెల్యే.. ప్రాజెక్టు పూర్తికి బిగతంలో వారు చేసిన కృషిని ప్రజలకు వివరించాలని అన్నారు. బీర్పూర్ ఘాట్ రోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు మంజూరు



లభించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కే.డీ.సి.సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు, సర్పంచుల పోరం అధ్యక్షులు రాజగోపాల్ రావు, ఏం.పి.డి.ఓ భీమేష్, ఎమ్మార్వో సుజాత,ఇరిగేషన్ డి.ఈ రవి కుమార్, అనిల్, రూరల్ సిఐ సుధాకర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనాథ్, సెక్షన్ ఆఫీసర్ రామచంద్రారెడ్డి, ఎలక్ట్రిక్ ఏఈ శ్రీనివాస్, గిరి దావరు శ్రీనివాస్,స్పెషల్ ఆఫీసర్ రామచందర్, కోల్వాయి ప్యాక్స్ చైర్మన్ నవీన్ రావు, ఆలయ చైర్మన్ చిర్ణేని శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేష్,సర్పంచులు సృజన సుశెన్, హరీశ్, శ్రీలత రాజ్ కుమార్,సాగర్, సతీష్,పుర్కా దీప కల్పన, వినోద లక్ష్మణ్,లక్ష్మణ్, శ్రీనివాస్,మారుతి,శేఖర్,తిరుతి,ఇస్రు, నర్సయ్య, మాజీ సర్పంచులు మహిపాల్ రెడ్డి, నరేందర్,ప్రభాకర్, శ్రీను, యేసు,నాయకులు రాజేశం, గంగాధర్, శ్రీనివాసరావు, లింగన్న,రవి కుమార్,శీలం రవి,శీలం రమేష్, గంగారాజం,బుచ్చన్న, రాజేశం, రాజన్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బి జె పి వాణిజ్య సెల్ కన్వీనర్ గా సిరిపురం శ్రీనివాస్

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త**

జగిత్యాల పట్టణానికి చెందిన సిరిపురం శ్రీనివాస్ ను జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ వాణిజ్య సెల్ కన్వీనర్ గా నియమిస్తూ గురువారం నాడు బిజెపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే కాకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు శ్రీనివాస్ కు సూచించారు. కాగా బిజెపి జిల్లా వాణిజ్యసలు కన్వీనర్ గా సిరిపురం శ్రీనివాస్ ను నియమించడం పట్ల పట్టణానికి చెందిన పలువురు వ్యాపార, వాణిజ్య వేత్తలు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.



## గోండు గూడెం ఆశ్రమ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**బీర్ పూర్ ప్రభాత వార్త.**

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం గోండుగూడెంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు)లో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను పురస్కరించుకుని విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సంప్రదాయ దుస్తులు ధరించి ఆటపాటలు, కోలాటాలతో పాఠశాల ప్రాంగణంలో సందడి చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ శేఖర్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు నిదర్శనమని తెలిపారు. విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన, ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ పురుక దీపకల్పన మాట్లాడుతూ.. పాఠశాలలో వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం అభినందనీయమని, విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతిని కాపాడుకోవాలని కోరారు.వేడుకల ముగింపులో బతుకమ్మలను నిమజ్జనం చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సీతారాం, ఆదివాసీ నాయకులు, ఉపాధ్యాయులు బిజిలి రవీందర్, సమ్మక్క, భీమసేన, శిరీష, కవిత, లావణ్య, గ్రామ ప్రజలు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



## రంగసాగర్ సమస్యలపై గళమెత్తిన సర్పంచ్ బోడ సాగర్

**.విద్యుత్, ఆర్టీసీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సర్వసభ్య సమావేశంలో డిమాండ్**

**బీర్ పూర్ ప్రభాత వార్త.**



రంగసాగర్, కండ్లపెల్లి, చెర్లపెల్లి గ్రామాల ప్రజలు, విద్యార్థులు మరియు రైతులు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రంగసాగర్ గ్రామ సర్పంచ్ బోడ సాగర్ డిమాండ్ చేశారు. బీర్పూర్ రైతు వేదికలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని పలు కీలక సమస్యలను లేవనెత్తి, పత్రికా ముఖంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.పాఠశాలలు, కళాశాలలు ముగిసే సమయానికి బస్సులు సరిగ్గా అందుబాటులో లేకపోవడం వల్ల సాయంత్రం వేళల్లో స్కూల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ తెలిపారు. విద్యార్థులు క్షేమంగా, సకాలంలో ఇళ్లకు చేరుకోవడానికి వీలుగా ప్రతిరోజు సాయంత్రం 4:30 గంటలకు జగిత్యాల నుండి ఆర్టీసీ బస్సు సర్వీస్ నడపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, గ్రామంలోని వీధుల్లో మరియు ఇండ్లపై నుంచి ప్రమాదకరంగా వెళ్తున్న పాతబడిన, దెబ్బతిన్న విద్యుత్ వైర్లను విద్యుత్ శాఖ అధికారులు వెంటనే పరిశీలించి, వాటి స్థానంలో కొత్త వైర్లను అమర్చాలని కోరారు. ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామ ప్రజలు భయాందోళనల మధ్య గడుపుతున్నందున అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు.మరోవైపు, వ్యవసాయ బావుల కొరకు ఇప్పటికే డిడి లు చెల్లించిన రైతులకు ఆలస్యం చేయకుండా త్వరగా కొత్త ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేసి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఊరిలో ఉన్న ఒకే ఒక్క ట్రాన్స్ఫార్మర్పై విపరీతమైన లోడ్ పడటం వల్ల తరచూ కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన ట్రాన్స్ఫార్మర్లు ఇస్తే లోడ్ తగ్గి, గ్రామంలో విద్యుత్ సరఫరా సక్రమంగా ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు మరియు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సర్పంచ్ బోడ సాగర్ కోరారు.

## డీఏ ల బకాయిలను నాలుగు విడతల్లోనే చెల్లించాలి

**జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:**

ఎంతో మంది పెన్షనర్లు వయో భారం తో మృతి చెందుతున్నారని, అందుకే బుధవారం ప్రభుత్వం మంజూరు చేసిన రెండు డీ ఏ లను నాలుగు వాయిదాల్లోనే చెల్లించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ప్రభుత్వం ను కోరారు. గురువారం అసోసియేషన్ కా ర్యాలయంలో జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కు జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి డీ ఏ బకాయిలు 33 నెలల వాయిదాలో, రెండో డీ ఏ బకాయిలు 27 నెలల వాయిదా లో చెల్లిస్తామని పేర్కొనడం సరైనది కాదని,పెన్షనర్ల కుటుంబాలకు ఆర్థిక నష్టం కలుగుతుందన్నారు. మిగిలిన పెండింగ్ డీ ఏ లను త్వరితగతి న విడుదల చేయాలని, ఉద్యోగుల, పెన్షనర్ల ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్ జి పి ఏ టి జిల్లా అధ్యక్షులు పి. అశోక్ రావు, టి. పి సి. ఏ జిల్లా సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు ఎం. డీ. యాకూబ్, విజయ లక్షి ్మ,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. కరుణ,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్,మల్యాల అధ్యక్షులు రెవిన్యూ యాకూబ్, కార్యదర్శి వీరారెడ్డి,రాయికల్ అధ్యక్షులు రాములు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ విద్యార్థులు

**కొత్తపల్లి అక్టోబర్ 8 (ప్రభాతవార్త)**

కొత్తపల్లి లోని ఆల్ ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన జోనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ చాలా క్రీడలలో ఫుట్బాల్ ఒకటని ఫుట్బాల్ ఆడడం ద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు . పిల్లలు ఫుట్బాల్ ఆడటం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు టీమ్‌వర్క్ నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవచ్చని వారు చెప్పారు. తమ విద్యాసంస్థల్లో క్రీడలకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందని తద్వారా విద్యార్థులకు చదువుకోవడానికి ఆసక్తి పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు . రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికై డి.సంషిత( 8వ తరగతి) ఈ.గ్రేసి( 8వ తరగతి) ఎం.ఆరాధ్యా రెడ్డి,



(9వ తరగతి) కే.ఋషికేష్ (9వ తరగతి ) పి.అనుమ్( 10వ తరగతి) ముక్రమ్ ( 10వ తరగతి ) బి.కరన్దీప్ ( 10వ తరగతి )టి. నిశ్చల్(10వ తరగతి) లను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో అద్భుతమైన ప్రదర్శన కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షి ంచారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కరీంనగర్ వార్త



**ఎస్జీఫ్ అండర్19 వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో డ్రీమ్ విద్యార్థుల సత్తా**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో డ్రీమ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి 3 బంగారు పతకాలు 2 రజత పతకాలు సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారని డ్రీమ్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహిస్తూ, వారికి అవసరమైన శిక్షణ సౌకర్యాలను అందిస్తున్నామని అన్నారుఈ సందర్భంగా విజేత విద్యార్థులను, క్రీడా ఇన్‌చార్జ్ శ్రీకాంత్ లను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు . భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

**నగునూరులో ఘనంగా శ్రీ దుర్గాభవాని శరన్నవరాత్రి మహోత్సవాలు.**



**.కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త**

:కరీంనగర్ రూరల్ మండలం నగునూరులోని శ్రీ దుర్గాభవాని దేవాలయంలో ఈ నెల 10వ తేదీ నుంచి 21వ తేదీ వరకు శ్రీ దుర్గాభవాని శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆలయ ప్రాంగణంలో మహోత్సవాల కార్యక్రమ వివరాలను వెల్లడిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 10102026 నుంచి 21102026 వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అమ్మవారి ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించడంతో పాటు భక్తులకు ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. విజయదశమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలతో పాటు రాత్రి వేళల్లో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.మహోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు, నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే2026 నూతన విద్యార్థుల స్వాగత వేడుకలు

**.కరీంనగర్, ప్రభాతవార్త**

:కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఖిఆధ్వయ2026ఖి ప్రెషర్స్ డే (నూతన విద్యార్థుల స్వాగత వేడుకలు) రేకుర్తిలోని రాజశ్రీ గార్డెన్స్‌లో అత్యంత ఘనంగా జరిగాయి. యువతే నవ సమాజ నిర్మాతలు: మేయర్ కోలగాని శ్రీనివాస్ ఈ వేడుకలకు కళాశాల పూర్వ విద్యార్థి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. నవ సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, చదువుతో పాటు ఎన్ఎస్ఎస్ , ఎన్సీసీ క్రీడలలో ప్రతిభ చాటాలని ఆయన పిలుపునిచ్చారు. 2047 నాటికి ఖివికసిత్ భారత్ఖి సాధనలో ప్రస్తుత యువత భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొంటూ.. డ్రగ్స్, మద్యపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండి ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. ..లక్ష ్యసాధనకు వనరులను సద్వినియోగం చేసుకోవాలి:..డాక్టర్ ఎన్వి శ్రీరంగ ప్రసాద్.. ఈ వేడుకలకు గౌరవ అతిథిగా విచ్చేసిన శాతవాహన విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపల్, కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ ఎన్.వి. శ్రీరంగ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి కళాశాలలోని అధ్యాపకుల బోధన, గ్రంథాలయాలు, ప్రయోగశాలలను సద్వినియోగం చేసుకుంటూ తమ నిర్దిష్ట లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షి ంచారు. చట్టాలను గౌరవిస్తూ ముందుకు సాగాలి: సీఐ తిరుమల్ గౌడ్ మరో గౌరవ అతిథి, కరీంనగర్ మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (దిు) శ్రీ జి. తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చట్టాలను గౌరవిస్తూ, సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) పట్ల అప్రమత్తంగా ఉంటూ నవ సమాజ




నిర్మాతలుగా ఎదగాలని కోరారు. కళాశాల కరస్పాండెంట్ ఆగం రావు మాట్లాడుతూ.. విద్యార్థులు కళాశాలలో అందుబాటులో ఉన్న అన్ని వసతులను సమర్థవంతంగా ఉపయోగించుకుని ఉన్నతమైన జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమాలు సందడిఈ కార్యక్రమంలో భాగంగా జూనియర్ మరియు సీనియర్ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. యువత కేరింతలు, నృత్యాలతో ప్రాంగణం మార్మోగింది.ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్, ఏసీఓబీ సంపత్ కుమార్, ఏవోబీ బి. శ్రావణ్ కుమార్, కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్. గోపి కృష్ణ, డాక్టర్ ఎం.ఎ. సలీం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డి. సాగర్, బి. మహేష్, ఎన్. శ్రీనివాస్, అధ్యాపక బృందం మరియు భారీ సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ గడ్డ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గామాత మండప కర్ర పూ పూజలు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:**

కరీంనగర్ లోని కాశ్మీర్ గడ్డ ప్రాంతంలోని ఫండస్ స్కూల్ కూడలిలో గణేష్ యూత్ మరియు మాజీ కార్పొరేటర్,శ్రీదేవి చంద్రమోళి ఆధ్వర్యంలో దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా ప్రతిష్టించనున్న దుర్గామాత మండప నిర్మాణ పనులకు కర్ర పూజ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలతో కర్ర పూజను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫండస్ స్కూల్ యాజమాన్యం ప్రభాకర్ రెడ్డి, గణేష్ యూత్ ప్రతినిధులు శ్రీరామ్, రూపేష్, ఐలేని



రాజశేఖర్ రెడ్డి, భాస్కర్, సంటి అశోక్, స్థానిక నాయకులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో టీబీ నిర్మూల డీఎంహెచ్ఓ డా.రాజగోపాల్ రావు

**కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త**

: ప్రజల భాగస్వామ్యంతోనే టీవీ వ్యాధిని సమూలంగా నిర్మూలించవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.రాజగోపాల్ రావు పిలుపునిచ్చారు. కలెక్టర్ కాంప్లెక్స్ ఆడిటోరియంలో అన్ని ప్రభుత్వ శాఖలతో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. టీబీని ముందస్తుగా గుర్తించడం, నిర్ధారణ చేయడం, సకాలంలో చికిత్స అందించడం, టీబీ ప్రివెంటివ్ ట్రీట్‌మెంట్, పోషకాహార సహాయం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు. టీబీ నిర్మూలనలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, విద్య, యువజన, పోలీస్ తదితర శాఖల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. జిల్లా టీబీ అధికారి డా.హిమబిందు మాట్లాడుతూ టీబీ కేసులను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో యాక్టివ్ కేస్ ఫైండింగ్, స్క్రీనింగ్, ఛాతీ ఎక్స్ రే, అవసరమైన వారికి నాట్ పరీక్షలు, కాంటాక్ట్ ఇన్వెస్టిగేషన్ తదితర కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీబీ సంబంధిత కార్యక్రమాల అమలు, పర్యవేక్షణను బలోపేతం చేయడానికి జిల్లాలో మండల, బ్లాక్ స్థాయిలో జోష్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలను, యువజన



సంఘాలను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. టీబీ ముక్త్ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 2025 జనవరి నుండి డిసెంబర్ మధ్య కాలంలో మొత్తం 163 గ్రామ పంచాయతీలు టీబీ ముక్త్ పంచాయతీలుగా గుర్తించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ రికవరీ

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :**




కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్‌కు చెందిన కర్ర అజయ్ గత సంవత్సరం దుర్శేడ్ గ్రామంలో పోగొట్టుకున్న తన ఒప్పో సెల్ ఫోన్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు రికవరీ చేసి, గురువారం బాధితునికి అందజేశారు.ఫోన్ పోగొట్టుకున్న సమయంలో అజయ్ కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ కదలికలను నిరంతరం పరిశీలించి, మంథని ప్రాంతంలో సదరు సెల్ ఫోన్ ఉన్నట్లు గుర్తించి పట్టుకున్నారు.గురువారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా రికవరీ చేసిన సెల్ ఫోన్‌ను యజమాని కర్ర అజయ్‌కు అప్పగించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఫోన్‌ను వేగంగా ట్రేస్ చేయడంలో విశేష కృషి చేసిన టెక్ టీమ్ కానిస్టేబుళ్లు చిట్యాల రాంపాయి, భుక్య రమేష్‌లను సీఐ నిరంజన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసించారు

## స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎంఈఓ, తాసిల్దార్ లకు వినతిపత్రం..**

**జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పాత డిగ్రీ కళాశాల బిల్డింగ్‌ను స్టడీ సర్కిల్‌గా ఏర్పాటు చేయాలని, బిఆర్ఎస్వి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్ మండల తహసీల్దార్ సుధాకర్, ఎంఈవో హేమలత గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో కానీ.. జమ్మికుంట రూరల్ కానీ గురుకులాలు ప్రవేట్ బిల్లింగ్ రెంట్ తీసుకుని నెలకు ఐదు నుంచి ఆరు లక్షల వరకు రెంట్ ఇవ్వడం చెల్లిస్తుందన్నారు. మరి మా బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఆ గురుకులాలో విజిట్ చేస్తే కనీస మౌలిక వసతులు ఆ బిల్డింగ్ లేవని అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకోవడం జరిగిందన్నారు. మౌలిక వసతులు ప్రైవేట్ బిల్డింగ్ లో లేకున్నా వాటికి రెంటు కట్టే బదులు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ బిల్లింగ్ ఆరు నుంచి ఏడు సంవత్సరాల నుంచి ఖాళీగా ఉంటుందని, విద్యార్థులకు వసతులు కరెక్టు లేని ప్రైవేట్ బిల్లింగ్ లో ఉంచే బదులుగా గవర్నమెంట్ బిల్డింగ్ లో షిఫ్ట్ చేస్తే బాగుంటుందని.. విద్యార్థులకు ఏమైన అయితే బాధ్యులు గవర్నమెంట్ అధికారులే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే పాత డిగ్రీ కళాశాలలోకి షిఫ్ట్ చేయాలని అధికారులను కోరారు. జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ బాలుర హై స్కూల్లో ఓల్డ్



బిల్డింగ్ కూలిపోయే పరిస్థితిలో ఉంది.. దానిలో పిచ్చి మొక్కలు, పాములు, దోమలు ఉండి చుట్టుపక్కల ఉన్న ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. వెంటనే ఆ బిల్డింగును కూలగొట్టి, ఆ స్థలంలో అదే స్కూలుకు సంబంధించిన హాస్టలు కట్టించాలని నాయకులు డిమాండ్ చేశారు. జడ్పిహెచ్ఎస్ బాలుర స్కూల్ హాస్టల్ బిల్డింగ్ లేక ప్రైవేట్ వారికి రెంటు వేలల్లో కట్టడం జరుగుతుందన్నారు. ఈ రెండు సమస్యలు ఎంఈఓ, ఎమ్మార్వో పరిష్కరిస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జీవాజీ అనిల్, పాతకాల అజయ్, బండారి ప్రశాంత్, ఎండి అబ్రార్, రాజు, మహేష్, కౌశిక్, వెంకటేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లోముమ్మరంగా పోలీసుల తనిఖీలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త**

:హుజురాబాద్ పట్టణంలో బుధవారం రాత్రి పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రధాన కూడళ్లలో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రధాన వీధులతో పాటు రద్దీగా ఉండే అంబేద్కర్ చౌరస్తా, వరంగల్ రోడ్డు, కరీంనగర్ ప్రధాన రహదారులపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీటు బెల్టు పెట్టుకున్నారా లేదా అని పోలీసులు పరిశీలించారు. అలాగే వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు (లైసెన్స్, ఆర్సీ తదితరాలు) ఉన్నాయా అని తనిఖీ చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు బ్రీత్ ఎనలైజర్లతో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించడంతో పాటు, రోడ్డు భద్రతపై వారికి అవగాహన కల్పించారు. ప్రాణాపాయం జరగకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, ఎస్ఐ రవి తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## టీబీ నిర్మూలనలో ఆదర్శంగా హుజురాబాద్ మండలం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టీబీ (క్షయ) రహిత గ్రామాలుగా గుర్తింపు పొందిన హుజురాబాద్ మండలంలోని 16 గ్రామాలకు అవార్డులు వరించాయి. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులకు ఉన్నతాధికారులు పతకాలను అందజేశారని మండల ఎంపీడీవో తూర్పాటి సునీత ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 163 గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా వైద్య ఆరోగ్య శాఖ ఎంపిక చేసింది. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 4 గ్రామాలకు స్వర్ణ, 38 గ్రామాలకు రజత, 121 గ్రామాలకు కాంస్య పతకాలు దక్కాయి. కాగా, హుజురాబాద్ మండలం నుంచి సింగాపూర్, చిన్న పాపయ్యపల్లి, పెద్ద పాపయ్యపల్లి, ధర్మరాజుపల్లి గ్రామాలు రజత పతకాలు సాధించగా.. మరో 12 గ్రామాలు కాంస్య పతకాలను కైవసం చేసుకున్నాయి. జిల్లా కేంద్రంలో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవంలో డీపీవో జగదీశ్వర్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజగోపాల్ రావు, డీటీసీవో డాక్టర్ హిమబిందు తదితరులు పాల్గొని



సర్పంచులను సన్మానించి పతకాలు అందజేశారు.పురస్కారాలు అందుకున్న సర్పంచులలో పత్తి అనిత (వెంకట్రావుపల్లి), మంతెన సుమలత (పోతిరెడ్డిపేట), మోలుగు సంధ్యారాణి (కనుగులగిద్ద), ఇమ్మడి దయాకర్ (అంబేద్కర్ నగర్), భాషబోయిన శ్రీనివాస్ (బొత్తలపల్లి), చల్లూరి చిరంజీవి (చిన్నపాపయ్యపల్లి), కందల శ్రీలత (ధర్మరాజుపల్లి), కోడిగుటి కిరణ్ (శాలపల్లిఇందిరానగర్), వేల్పుల విజయ (మాందాడిపల్లి) తదితరులు ఉన్నారని ఎంపీడీవో పేర్కొన్నారు.

## స్వగృహానికి చేరుకొన్న మహేందర్. స్వచ్ఛంద సంస్థ తో కుటుంబ సభ్యుల వద్దకు

**వీణవంక, ప్రభాత వార్త :**

మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుండి వెళ్ళి ఏడు సంవత్సరాలకు కుటుంబ సభ్యుల చెంతకు చేరుకొన్న ఉదాంతమిది.వీణవంక మండలము ఘనముక్కుల గ్రామానికి చెందిన బొంగోని మహేందర్ (60)అనే వ్యక్తి ఏడు సంవత్సరాల క్రితం మతి స్థిమితం కోల్పోయి ఇంటి వెళ్ళిపోయాడు.కుటుంబ సభ్యులు అనేక ప్రాంతాలలో అతని ఆచూకీ కోసం వెతికి ఆశను వదులుకొన్నారు.ఎలాగో మహేందర్ మహారాష్ట్ర గ్రామాల్లోకి ప్రవేశించాడు.అక్కడి చెందిన శారద ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు మానసిక చికిత్స అందించి,అతనిని సాధారణ స్థితికి తీసుకొచ్చారు.మహేందర్ తన పూర్తి చిరునామా తెలుపడముతో గురువారం మహారాష్ట్రకు చెందిన శారద ఫౌండేషన్ సభ్యులు ఘనముక్కుల గ్రామములోని ఇంటికి ఏడు సంవత్సరాల తర్వాత రావడంతో భావోద్వేగముతో తమ కుటుంబ సభ్యులు ఆనందం అవధులు లేకుండా పోయింది. కాగా శారద ఫౌండేషన్ సభ్యులకు గ్రామస్తు లు,కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికి,శాలువాలతో సన్మానించారు.



హుజూరాబాద్ వార్త



## నేడు విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు నిర్వహణ

**..జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

నేడు శుక్రవారం జమ్మికుంట సబ్ డివిజన్ పరిధిలోని జమ్మికుంట రూరల్ సెక్షన్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు నిర్వహిస్తున్నట్లు టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ కే మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం, ఓల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకానికన్నా ఎక్కువ మొత్తంతో గల బిల్లులు కేటగిరి మార్పు, సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు.టీజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## సర్వాయి పాపన్న విగ్రహం వద్ద మెట్లు ఏర్పాటు చేయాలని




**కమీషనర్ కు వినతిపత్రం**

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త**

జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద మెట్లు ఏర్పాటు చేయాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామికి 29వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు గురువారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడన్నల ఆత్మ గౌరవ ప్రతీక అని అన్నారు. ఆయన విగ్రహం వద్ద మెట్లు లేకపోవడం ఇబ్బందిగా ఉండడంతో మెట్లు ఏర్పాటు చేయాలని కమీషనర్ ను వినతిపత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు.కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## అంగన్ వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని రెండు అంగన్ వాడి కేంద్రాలలో, మున్సిపల్ పరిధిలోని ఇప్పల నర్సింగాపూర్ లోని అంగన్ వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు కౌన్సిలర్లు సొల్లు సునీత, దామెర అనూష, ఎడారి సుమలత లు నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ బస్తీ దవాఖాన వైద్యాధికారిణి డాక్టర్ జరీనా మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారాన్ని తీసుకోవడం వల్ల తమకే కాకుండా పుట్టబోయే పిల్లలకు కూడా మంచి ఆరోగ్యం ఉంటుందన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో లభించే పోషకాహారాన్ని తప్పనిసరిగా ఉపయోగించుకొని ఫలితాలు పొందాలన్నారు. అనంతరం మూడు అంగన్ వాడి కేంద్రాలలో అన్నప్రాసన కార్యక్రమం జరిగింది. ఐసిడిఎస్ సూపర్ వైజర్లు రమ్య రెడ్డి, జ్యోతి, అంగన్ వాడి టీచర్ జ్యోతి రాణి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

### బతుకమ్మ పూలతో
# వెల్లివిరిసిన భక్తిభావం..
### గాయత్రి విద్యానికేతన్‌లో ఆధ్యాత్మిక సందడి
### చిన్నారుల ఆటపాటలతో మార్మోగిన పాఠశాల ప్రాంగణం..
### సంప్రదాయాలు, ప్రకృతి గొప్పతనంపై అవగాహన

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో ప్రీప్రైమరీ విద్యార్థులకు ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో అందంగా ముస్తాబై, రంగురంగుల బతుకమ్మలను తీసుకొచ్చి ఆటపాటలతో సందడి చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణం బతుకమ్మ పూల సోయగాలతో కళకళలాడింది.

#### పూలను పూజించే ప్రత్యేక పండుగ బతుకమ్మ...

ఈ సందర్భంగా విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను, దాని వెనుక ఉన్న సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ప్రకృతి పరమైన ప్రాధాన్యతను వివరించారు. ప్రతి పూజలోనూ పూలను ఉపయోగించడం ఆనవాయితీ అయినప్పటికీ, పూలనే ప్రత్యేకంగా పూజించే పండుగ బతుకమ్మ అని చిన్నారులకు తెలియజేశారు.

#### ప్రకృతితో మన సంస్కృతికి విడదీయరాని బంధం...

ప్రకృతికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ఉన్న అనుబంధాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రకృతిని గౌరవించడం, పూలు, మొక్కల ప్రాధాన్యతను గుర్తించడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై చిన్నారుల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు.



#### ఆయురారోగ్యాల కోసం గౌరీదేవికి పూజలు...

బతుకమ్మ పండుగ సందర్భంగా గౌరీదేవిని పూజిస్తూ ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం మన సంప్రదాయమని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉత్సాహంగా బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొని ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకున్నారు.

#### సంప్రదాయ దుస్తుల్లో చిన్నారుల సందడి...

విద్యార్థుల బతుకమ్మ ఆటలు, పాటలు, సంప్రదాయ దుస్తులు, రంగురంగుల బతుకమ్మలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకలు ఆహ్లాదకరంగా సాగాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహనతో పాటు ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించేలా నిలిచింది. చిన్నారులను ప్రోత్సహించిన యాజమాన్యం..ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీతో పాటు ప్రైమరీ టీచర్స్ బృందం పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులను, ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

## తేలుకుంటలో పోషణ్ మాసం అభియాన్

**జూలపల్లి,ప్రభాతవార్త:** జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో గురువారం రైతు వేదికలో పోషణ్ మాసం అభియాన్‌లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషకాహార ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.అంగన్వాడీ టీచర్లు బాలామృతంతో పాటు వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలతో తయారు చేసిన వంటకాలను ప్రదర్శిస్తూ ప్రత్యేకంగా స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు బాలామృతంతో తయారు చేసిన వివిధ రకాల పౌష్టికా హార వంటకాలను అందించారు.పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, తల్లి,శిశువుల ఆరోగ్య పరిరక్షణలో సమతుల్య ఆహారం ప్రాధాన్యత, రక్తహీనత నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గర్భిణులు,బాలింతలు,కిశోర బాలికలు రోజువారీ ఆహారంలో పోషక విలువలు కలిగిన పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బాలామృతం ద్వారా తయారు చేయగల వివిధ రకాల వంటకాలను అంగన్వాడీ టీచర్లు స్వయంగా తయారు చేసి ప్రదర్శించడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పౌష్టికాహార పదార్థాలను సులభంగా,రుచికరంగా



తయారు చేసుకునే విధానాలను కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో తేలుకుంట గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,పెద్దాపూర్ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,ఉపసర్పంచ్ దావు సంపత్ రెడ్డి,జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు టి.రవీందర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తోట లక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్, వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



### ఓదెల మండలంలో
## టిబీ రహిత గ్రామాలకు అవార్డులు
### గోల్డ్ కేటగిరీలో రెండు, కాంస్య కేటగిరీలో ఐదు గ్రామాలు

**ఓదెల,ప్రభాతవార్త:** టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఓదెల మండలంలోని పలు గ్రామాలు టిబీ రహిత గ్రామాలుగా ఎంపికై అవార్డులు సాధించాయని మండల వైద్యాధికారి డాక్టర్ అనుదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోల్డ్ (బంగారు) కేటగిరీలో ఉప్పరపల్లి, పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామాలు ఎంపికయ్యాయి. అలాగే కాంస్య కేటగిరీలో గుండ్ల పల్లి, కొమిరే, రూప్‌నారాయణపేట, తండా గ్రామాలు చోటు దక్కించుకున్నాయని వైద్యాధికారి తెలిపారు. పెద్దపల్లి కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా ఆయా గ్రామాల వైద్యాధికారులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, గ్రామాల్లో టీబీ వ్యాధి నియంత్రణకు వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని తెలిపారు. భవిష్యత్తులోనూ మండలంలోని అన్ని గ్రామాలను టిబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు పాల్గొన్నారు



## సౌర విద్యుత్ మోడల్ గ్రామంగా ఓదెల ఎంపిక

**ఓదెల,ప్రభాతవార్త:** సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని ఓదెల మండల కేంద్రాన్ని సోలార్ మోడల్ గ్రామంగా గుర్తించినందుకు జిల్లా కలెక్టర్‌కు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా ఓదెల గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక సర్పంచ్ సతీష్ ఉప సర్పంచ్ శ్రీలత వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోత్కపల్లి ఆర్ఓబీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్మించాలని వినతి

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో నిర్మించనున్న ఆర్ఓబీ పనులపై గ్రామస్థులు గురువారం నయాబ్ తహశీల్దార్ మహమ్మద్ షఫీకి వినతిపత్రం అందజేశారు. ఆర్ఓబీ నిర్మాణంతో పీహెచ్‌సీ, ఆయుర్వేద వైద్యశాల, యోగా కేంద్రం, మహిళా భవనం, పట్టా భూములు, ఇళ్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల శంకర్‌గౌడ్, సిరిశెట్టి మహేష్, సిరిశెట్టి శ్రీనివాస్, ఎండీ సలీం, ఎండీ బాబా, సిరిశెట్టి చిన్న శ్రీను, ఎండీ తౌహీద్, ఎండీ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## ఢిల్లీలో ఓబీసీల సమావేశం

**కాల్వశ్రీరాంపూర్. ప్రభాతవార్త :** ఢిల్లీలో ఓబీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో గురువారం కాన్స్టిట్యూషన్ క్లబ్ల లోఓబీసీల సమావేశం జరిపారు. ఈ సమావేశానికి 29 రాష్ట్రాల నుంచి ఓబీసీ నాయకులు హాజరైనారు. ఈ సమావేశంలో హాజరైన మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఓ బీసీలు సంఘటితంగా ఉండాలని మన హక్కులు కాపాడుకునేందుకు కేంద్ర ప్రభుత్వంతోఎప్పటికప్పుడు పోరాటం చేయాలి అన్నారు. ఓబీసీలను కులగనన చేయాలని ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఏమాత్రంపట్టించుకోవడంలేదని ఓబీసీల సమస్యలపై డిసెంబర్ 14 ,15లో ఢిల్లీలో జరిగేధర్నాకుజాతీయస్థాయిలో ఓబీసీ లంత హాజరు కావాలని ఈ సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎంపీ పప్పు యాదవ్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు మాజీ ఎంపీ వి. హనుమంతరావు ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## పోషకాహారంతోనే ఆరోగ్యకర ఎదుగుదల : సర్పంచ్ ఉప్పు లక్ష్మి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** పోషకాహారం తీసుకోవడం ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు పిల్లల ఎదుగుదల మెరుగుపడుతుందని సర్పంచ్ ఉప్పు లక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని మంచిరామి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషకాహార వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషక విలువలు, సమతుల ఆహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. గర్భిణులు రోజువారీ ఆహారంలో పోషక విలువలు కలిగిన పదార్థాలను చేర్చుకోవాలని సూచించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ రాజేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. స్వాతి, పంచాయతీ కార్యదర్శి కె. రాజేష్‌కుమార్, అంగన్వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీబీ ముక్త్‌గా పంచాయతీలు
### అదనపు కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేత

**జూలపల్లి,ప్రభాతవార్త:** జూలపల్లి మండలంలో టీబీ ముక్త్ పంచాయతీ లుగా కీచులాట పల్లి, బాల రాజు పల్లి, నాగులపల్లి గ్రామాలను ప్రకటిస్తూ ప్రశంస పత్రాలు అదనపు కలెక్టర్ రెవెన్యూ, డిఎంహెచ్ఓ పెద్దపల్లి నుండి వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీడీవో పద్మజ,మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు ప్రశంస పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ టీబీ ముక్త్ రహిత పంచాయతీలుగా మారడానికి సహకరించిన గ్రామ అధికారులకు, క్షేత్ర స్థాయి వైద్య సిబ్బందికి,ప్రజాప్రతినిధులకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.



## ఎండిపోతున్న పంటలను కాపాడాలి

గుంజపడుగు హరిప్రసాద్



**రాముడుగు, ప్రభాతవార్త** రామడుగు మండలంలోని దత్తోజీపేట గ్రామంలో విద్యుత్ సరఫరా లేక సాగునీరు అందక ఎండిపోయిన వరి పొలాలను తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన వరి పంటకు సరైన సమయంలో నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, విద్యుత్ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మ్యాకల తిరుపతి, మ్యాక వినోద్, శ్రీరాముల రమేష్, చంటి శ్రీనివాస్, పుల్ల మల్లేశం, రంగరవేణి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## బొడిగె మల్లయ్య గౌడ్ నేత్రాలు సజీవం



**చొప్పదండి,ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణం కు చెందిన శ్రీ బొడిగె మల్లయ్య గౌడ్ (70) గారు అనారోగ్యం కారణంగా మరణించగా చొప్పదండి లయన్స్ క్లబ్ చార్టర్ సెక్రటరీ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి సభ్యులు కొల్లూరి జితేందర్ నేత్రదానం పై అవగాహన కల్పించి వారు వారి కుమారులు బొడిగె శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్ అనుమతితో బొడిగె మల్లయ్య గౌడ్ (70) నేత్రాలను ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రి టెక్నీషియన్ గాజుల సతీష్ ద్వారా సేకరించి హైదరాబాదులోని ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రి కి తరలించారు. ఈ సందర్భంగా చొప్పదండి లయన్స్ క్లబ్ మార్కెటింగ్ చైర్మన్, జిల్లా జాయింట్ క్యాబినెట్ కోశాధికారి కొల్లూరి జితేందర్ మాట్లాడుతూ వీరి నేత్రాలు ఇద్దరు అంధులకు చూపును ఇస్తాయని, వారు భౌతికంగా మరణించినా వారి నేత్రాలు సజీవంగా ఉంటా యని అన్నారు. ఈ సందర్భంగా పుట్టెడు దుఖంలోనూ ఉదారత చాటిన మృతుడి కుటుంబ సభ్యులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపి నేత్రదాత స్వర్గీయ బొడిగె మల్లయ్య గౌడ్ (70)కి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి లయన్స్ క్లబ్ చార్టర్ సెక్రటరీ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి మార్కెటింగ్ చెర్మన్, జిల్లా జాయింట్ క్యాబినెట్ కోశాధికారి కొల్లూరి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత ఆగమన కార్యక్రమం

ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి,ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలో బుధవారం రాత్రి తెలంగాణ చౌరస్తాలో బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత ఆగమన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై ఆగమన వేడుకలను ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కనుమల్ల రాజశేఖర్, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజామాపురం చందు తోపాటు పలువురు పాల్గొన్నారు.

## గొర్రె గుండం పంచాయతీకి టీబీ ముక్త్ అవార్డు

**మల్యాల, ప్రభాతవార్త:** మల్యాల మండలం గొర్రెగుండం గ్రామపంచాయతీకి కేంద్ర ప్రభుత్వం టీబీ ముక్త్ 2025 అవార్డు దక్కింది, జగిత్యాల జిల్లాలో టీబీ రహిత గ్రామం గా గుర్తించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మేరకు జిల్లాలో 7 పంచాయతీలకు అవార్డులను ప్రకటించింది, ఈ మేరకు గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గొర్రె గుండం సర్పంచ్ సుంకే అంజలి కి అవార్డు పత్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజాగౌడ్ అందజేశారు, కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సుజాత, ఉప వైద్యాధికారి శ్రీనివాస్, మల్యాల మండల వైద్య అధికారులతో పాటు మాజీ సర్పంచ్ సుంకే లచ్చన్న, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, కరోబార్ గంగాధర్ పాల్గొన్నారు,



## చత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ



**మల్యాల, ప్రభాతవార్త** :మల్యాల మండలంలోని మద్దుట్ల గ్రామంలో మహిళా సమాఖ్య భవనం సమీపంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గాను గురువారం సర్పంచ్ సంకుర్తి తిరుపతి గ్రామస్తుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహిం చారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు తోపాటు పరమేశ్వర్, రవి, సతీష్, నాగయ్య ,నరేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## భవనం పై నుండి దూకి వ్యక్తి ఆత్మహత్య



**చొప్పదండి,ప్రభాతవార్త:** భవనం పై అంతస్తు నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్యకరీంనగర్ జిల్లా చొప్పదండికి చెందిన బోడిగే మల్లయ్య (67) అనే వ్యక్తి భవనం పై అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, మల్లయ్య గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు.రాత్రి భోజనం అనంతరం సుమారు 11 గంటల సమయంలో తన గదిలో నిద్రించేందుకు వెళ్లాడు. అనంతరం ఈరోజు తెల్లవారుజామున సుమారు 3.10 గంటల సమయంలో శబ్దం వినిపించడంతో కుటుంబ సభ్యులు బయటకు వచ్చి చూడగా, మల్లయ్య భవనం కింద తీవ్ర గాయాలతో పడి మరణించడం జరిగింది. మల్లయ్య అనారోగ్య సమస్యల కారణంగా మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భూమి క్రయ విక్రయాల పేరిట మోసానికి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**చొప్పదండి,ప్రభాతవార్త:** భూమి క్రయవిక్రయాల పేరుతో మోసానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై చర్యలు - పత్రాలు స్వాధ్దీన. చొప్పదండి పోలీస్ స్టేషన్, గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధిలో భూమి క్రయవిక్రయాలకు సంబంధించి మోసపూరితంగా వ్యవహరించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు విచారించి, వారి వద్ద నుండి కేసుకు సంబంధించిన ముఖ్యమైన భూ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అవినాష్ తన పేరుపై లేని భూమి ఉన్నట్లుగా ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి నందెల్లి అవినాష్ తన సొంత చెల్లె సీమారపు అనూషకు భూమిని విక్రయించాడు. మోకాపై వెళ్లేసరికి మోకాపై వేరే వారు ఉండగా అట్టి డాక్యుమెంట్ పై ఇద్దరికి రిజిస్టర్ డాక్యుమెంట్స్ ఉండగా తను మోసపోయాను అని గ్రహించి సీమారపు అనూష పోలీసులను ఆశ్రయించగా పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నందెల్లి అవినాష్, లంక ఎల్లయ్యను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# చొప్పదండి వార్త



## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ అందజేసిన జమున

**చొప్పదండి,ప్రభాతవార్త:** మహిళ అభివృద్ధి వెల్ఫేర్ సొసైటీ కరీంనగర్ చైర్ పర్సన్ జమున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాగంపేట కు ఆర్ ఓ వాటర్ ఫ్యూర్ ఫైర్ మిషన్ అందజేసి ప్రారంభించడం జరిగింది. జమున మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యరీత్యా బాగుండాలని ఆలోచనతో ఇట్టి మిషన్‌ను అందించానని తెలిపారు. విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు దినకర్, ఉపాధ్యాయులు జమునకి ఘనంగా స్వాగతం చెపుతూ పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దీకొండ ప్రభాకర్, వార్డ్ మెంబర్ దీకొండ రమేష్, శ్రీనువాస్, చొప్పదండి బాలుర పాఠశాల పి డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో మెడల్స్ సాధించిన చొప్పదండి విద్యార్థులు

అభినందించిన రాష్ట్ర తైక్వాండో సంఘం



**చొప్పదండి,ప్రభాతవార్త:** జాతీయ తై క్వాండో పోటీలు ఈనెల 2 వ తేదీ నుండి 4 వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ సిటీలో జరిగినటువంటి జాతీయస్థాయి జూనియర్ తైక్వాండో ఛాంపియన్షిప్ లో తెలంగాణ రాష్ట్రం నుండి కరీంనగర్ జిల్లా చెందిన చొప్పదండి కి చెందిన విద్యార్థులు ప్రాతినిధ్యం వహించి జాతీయ స్థాయిలో గోల్డ్, సిల్వర్, బ్రౌన్జ్ మెడల్స్ సాధించడం జరిగింది. జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థులు బి. శివశంకర్, బి. మహేష్, జె. రామ్ చరణ్ గోల్డ్ మెడల్, ఎస్. స్పందన, బి. వెంకటేష్ సిల్వర్ మెడల్, ఎ. సౌమ్య బ్రౌన్జ్ మెడల్స్ సాధించడం జరిగింది. జాతీయ స్థాయిలో గెలిపించిన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, శ్రీహరి, కోశాధికారి సంతోష్, టెక్నికల్ కమిటీ చైర్మన్ వెంకటస్వామి, కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు దొంతుల మనోహర్, సంతోష్, జిల్లా కోచ్ లు రాజేందర్, కిరణ్ కుమార్, వినోద్, లహరి, శ్రీజ, నాగమణి, కావ్య, రమ్య, హైమావతి అభినందనలు తెలిపారు.

## ఉచిత కంటి వైద్య పరీక్షలు

**చొప్పదండి,ప్రభాతవార్త:** చొప్పదండి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఈ నెల 9న ఉచిత కంటి వైద్య పరీక్షలు మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కమిషనర్ కీర్తి నాగరాజు తెలిపారు. ఈ శరత్ మ్యాక్స్ విజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య పరీక్షలను చొప్పదండి పట్టణ ప్రజలు వినియోగించుకుని లబ్ధి పొందాలని కమిషనర్ కోరారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

చొప్పదండి,ప్రభాతవార్త:చొప్పదండిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టి జి22 టి 2821 నెంబర్ గల ట్రాక్టర్‌ను ఎస్సై ఎన్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలోపట్టుకున్నారు. గర్రెపల్లి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విధుల నుంచి తొలగించారని.పంచాయతీ కార్మికుడి ఆత్మహత్యాయత్నం

.ప్రభాత వార్త కోనరావుపేట

కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు పురసాని దేవరాజు విధుల నుంచితొలగించబడటంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నించారు. గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న తమను అకారణంగా తొలగించారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. గడ్డిమందు తాగి ఆస్వస్థతకు గురైన ఆయన ప్రస్తుతం సిరిసిల్ల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ జిల్లా బాధ్యుడు అన్నల్దాస్ గణేష్ ఆసుపత్రికి చేరుకుని బాధితుడిని పరామర్శించారు. జీవో నెంబర్ 51 ప్రకారం కార్మికులను తొలగించే అధికారం గ్రామపంచాయతీ పాలకవర్గాలకు లేదని, ఈ ఘటనపై మండల పరిషత్ అధికారులు స్పందించాలని సీఐటీయూ నాయకులు కోరారు. బాధితుడి వైద్య ఖర్చులను భరించి, తిరిగి విధుల్లోకి తీసుకోవాలని,



లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని యూనియన్ ప్రతినిధులు తెలిపారు.

## తైక్వాండోతో ఆత్మ రక్షణ సాధ్యం

### విద్యార్థులకు బెల్టుల ప్రధానోత్సవం

కోనరావుపేట ప్రభాత వార్త

తైక్వాండో నేర్చుకోవడంతో ఆత్మరక్షణ పెంపొందించుకోవచ్చన సర్పంచ్ కుంటెల్లి నాగరాజు అన్నారు. గురువారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని రుషి వాణి విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలలో సన్షైన్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు కలర్ బెల్ట్ ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ.. ఆపద సమయములో శత్రువుల బారి నుండి రక్షి ంచుకునేందుకు తైక్వాండో దోహదపడుతుందని అన్నారు. దీనితోపాటుగా క్రమశిక్షణ, మనోధైర్యం, శారీరకదారుడ్యాం పెరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలంటే కేవలం తైక్వాండోతోనే సాధ్యమన్నారు. బాలికలు నేర్చుకునేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆయన సూచించారు. విద్యతోపాటు ఆటలపై కూడా ఆసక్తి చూపాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆకట్టుకోగా, 30 మందికి బెల్టులు



సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎర్రవెల్లి దాసు, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి సంతోష్, సన్షైన్ తైక్వాండో అకాడమీ మాస్టర్ ఎం. శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకుడు కాశవేణి మహేష్, సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పుల గంగయ్య, వార్డు సభ్యులు బుర్ర రమేష్, ఎర్రవెల్లి విజయ్, నాయకులు వంగల భూమేష్ గౌడ్, టైక్వాండో మాస్టర్ రాచకొండ విజయ సింహాచారి, లోలపు దేవరాజు, సుంకరి శరత్,విద్యార్థులు పాల్గొన్నారు.

## రవాణా అధికారి పేరుతో సైబర్ మోసం నిందితుడు అరెస్ట్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రాంతీయ రవాణా కార్యాలయ అధికారి పేరుతో ఫోన్‌లో తప్పుడు పరిచయం చేసుకుని, డ్రైవింగ్ లైసెన్స్ పునరుద్ధరణ పేరుతో ఓ వ్యక్తి నుంచి డబ్బులు కాజేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ వివరాలను వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వెల్లడించారు.వివరాల్లోకి వెళితే.. హన్మాజీపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు 01.06.2026న మొబైల్ ఫోన్ ద్వారా కాల్ చేసిన నిందితుడు తనను సిరిసిల్ల ప్రాంతీయ రవాణా కార్యాలయం నుంచి నరేష్‌గా పరిచయం చేసుకున్నాడు. డ్రైవింగ్ లైసెన్స్ పునరుద్ధరణ చేయకపోతే లైసెన్స్ నిలిచిపోతుందని భయపెట్టాడు. అనంతరం తన అధికారి తో మాట్లాడిస్తానని చెప్పి, తన గొంతును మార్చి తానే రవాణా అధికారి గా నటించాడు.లైసెన్స్ పునరుద్ధరణ కోసం వెంటనే డబ్బులు చెల్లించాలని నమ్మించి, బాధితుడి నుంచి ఫోన్‌పే ద్వారా మూడు విడతల్లో మొత్తం రూ.4,200 బదిలీ చేయించుకున్నాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 115/2026, భారతీయ న్యాయ సంహితలోని 318(4) సెక్షన్, సమాచార సాంకేతిక చట్టంలోని 66 డి సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా బాధితుడి బ్యాంకు లావాదేవీలు, మొబైల్ నంబర్లు, వాయిస్ రికార్డింగ్‌తో పాటు ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించిన పోలీసులు నిందితుడిని నీరటి తిరుమల్, తండ్రి మల్లయ్య, వయస్సు 32 సంవత్సరాలు, పాత అర్బన్ కాలనీ, వేములవాడగా గుర్తించారు.08.10.2026న వేములవాడ అర్బన్ కాలనీలో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. నేరానికి ఉపయోగించిన వివో వి2036 మొబైల్ ఫోన్, రెండు



సిమ్ కార్డులను పోలీసులు స్వాదీ .నం చేసుకున్నారు.నిందితుడు గతంలో ప్రాంతీయ రవాణా కార్యాలయానికి సంబంధించిన కస్సల్టెన్సీ కేంద్రంలో పనిచేసిన అనుభవాన్ని ఉపయోగించుకుని, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పనుల కోసం తనకు పరిచయమైన వ్యక్తులను లక్ష్ యంగా చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రాంతీయ రవాణా కార్యాలయ అధికారిగా తప్పుడు పరిచయం చేసుకుని పలువురి నుంచి డబ్బులు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు పేర్కొన్నారు.ఇదే విధంగా నిందితుడి చేతిలో మోసపోయిన బాధితులు ఎవరైనా ఉంటే వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.ప్రాంతీయ రవాణా కార్యాలయం, పోలీస్ శాఖ, బ్యాంకు లేదా ఇతర ప్రభుత్వ అధికారుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మి డబ్బులు బదిలీ చేయవద్దని ప్రజలకు సూచించారు. అనుమానాస్పద కాల్స్ వచ్చినప్పుడు సంబంధిత కార్యాలయాలను నేరుగా సంప్రదించి వివరాలను నిర్ధారించుకోవాలని తెలిపారు. సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని వేములవాడ రూరల్ పోలీసులు సూచించారు.

## బిజెపి ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం

.ప్రభాత వార్త కోనరావుపేట

కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ,పీసీసీ మరియు మండలం అధ్యక్షులు మానుక సత్యం ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ,ఈసీ జ్ఞానేశకుమార్ ల దొరిని కండిస్తూ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఎన్నికల ముఖ్య అధికారి బిజెపి పార్టీకి అనుకూలంగా పని చేస్తూ, ప్రతిపక్ష పార్టీల ఉనికిని చేరిపి వేసే ప్రయత్నం చేస్తున్నాడని రాజ్యాంగ బద్దగా పని చేసే ఎన్నికల కమిషన్ ఒక రాజకీయ పార్టీకి ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తున్న ఎన్నికల ముఖ్య అధికారి జ్ఞానేష కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ముదాం ప్రదీప్ కోనరావుపేట సర్పంచ్ ముస్కారీ కాశీరం,ఎగ్లాస్ పూర్ సర్పంచ్ పసుల పోచయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండీ అజీమ్ ఫాష, వెంగళి వెంకటేశ్వర్లు, సింగల్ విండో డైరెక్టర్ ముదం సత్యం,యూత్



కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు బండి ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట ,నాయకులు ,జింక కరుణాకర్, దుర్గ నారాయణ ప్రకాష్ లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త



కొనరావుపేట మండల ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రభాత వార్త కోనరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండల ట్రాక్టర్ యూనియన్ ను నూతనంగా గురువారం ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులుగా ఎక్కాలదేవి అనిల్, ఉపాధ్యక్షులుగా దండు మహిపాల్, సుంకరి లక్ష్ మణ్, గౌరవ అధ్యక్షులుగా రావులపల్లి మహిపాల్ రెడ్డి, కోశాధికారిగా చిద్రవేణి భానుచందర్, ప్రధాన కార్యదర్శిగా గంగుల ప్రశాంత్ మరియు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీకి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ.. ట్రాక్టర్ యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ట్రాక్టర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

### అనంతపల్లి గ్రామ కార్యదర్శిగా అనిల్ బాధ్యతల స్వీకరణ



బోయిన్ పల్లి ప్రభాత వార్త

అనంతపల్లి గ్రామ కార్యదర్శిగా అనిల్ గారు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు గ్రామస్తులు ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అనిల్ ని జంగా సత్యం ఆధ్వర్యంలో చిరు సత్కారం చేసి ఘనంగా అభినందించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొడిశేలా తిరుపతి, మాల్లారపు చందు, బూరుగు ప్రవీణ్, కన్నం అనిల్, దొమ్మటి నరేష్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గ్రామ కార్యదర్శి అనిల్ గారికి వారు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షి ంచారు.

## మూలవాగు కాజ్‌వేకు తాత్కాలిక మరమ్మతులు..

### పండుగల వేళ తీరిన రాకపోకల కష్టం



..ప్రభాత వార్త కోనరావుపేట

మండలంలోని మామిడిపల్లి, నిజామాబాద్ గ్రామాల మధ్య గల మూలవాగు కాజ్‌వేకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగు ఉధృతంగా ప్రవహించడంతో కాజ్‌వే కొట్టుకుపోయి రెండు గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి. ప్రస్తుతం దసరా, బతుకమ్మ పండుగల వేళ ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉండటంతో పంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించింది. సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో జేసీబీ సాయంతో పైపులు అమర్చి, మొరం పోసి మార్గాన్ని రాకపోకలకు అనువుగా సిద్ధం చేశారు. పండుగల నేపథ్యంలో పంచాయతీ పాలకవర్గం చొరవ తీసుకుని తాత్కాలికంగా దారిని పునరుద్ధరించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో వరదలకు మళ్లీ తెగిపోకుండా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత ప్రాతిపదికన బ్రిడ్జి లేదా పక్కా కాజ్‌వే నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# సాగు నీటి కోసం రోడ్డెక్కిన రైతులు

**గంటల తరబడి నిలిచిపోయిన వాహనాలు పంట పొలాలకు సరిపడా విద్యుత్ సరఫరా చేయాలని ఆందోళన**

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

పంట పొలాలకు సరిపడా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన రైతులు గురువారం సాగునీటి కోసం రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. మంథని-కాటారం ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఇటీవల ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో బోర్లపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నామని తెలిపారు. అయితే విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో పాటు తక్కువ వోల్టేజీ సమస్య కారణంగా పంటలకు సకాలంలో నీరు అందించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.వ్యవసాయానికి 10 గంటలకు పైగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అంత సమయం విద్యుత్ అందడం లేదని రైతులు ఆరోపించారు. తరచూ మరమ్మతుల పేరుతో ఎల్‌సీలు తీసుకోవడం వల్ల కూడా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. పంట చేతికొచ్చే సమయంలో నీరు అందకపోతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.పంటలను



కాపాడేందుకు వ్యవసాయానికి నిరంతరాయంగా, సరిపడా విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రైతులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.రైతుల ధర్నాతో మంథని-కాటారం ప్రధాన రహదారిపై సుమారు గంటపాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న మంథని పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ ఆందోళనలో పలువురు రైతులు, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.






**వరి పంట పొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారులు**

**రామగిరి ప్రభాతవార్త**

రామగిరి మండలంలోని కల్వచర్ల ,లొంక కేసారం గ్రామాలలో వరి పంట పొలాలను గురువారం వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ మాట్లాడుతూ వరిలో బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు పరిశీలించడం జరిగిందని బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు సోకిన వరిలో ఆకులలో పై నుండి కింది వరకు ఆకు చివరలో గోధుమ వర్ణంలోకి మారిపోవును. ఎక్కువ నత్రజనివినియోగం వల్ల ఈ వ్యాధి ఎక్కువ అవుతుంద ని తెలిపారు. నివారణకు అగ్ర మైసిన్ లేదా ప్లాన్టోమైసిన్ లేదా ట్రిప్టో సైక్లిన్ తో పాటు కాపర్ ఆక్సి క్లోరైడ్ వంటి శిలీంద్ర నాశనం మూడు గ్రాముల , లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ సందర్శనలో ఏఈఓ అరవింద్ ,రైతులు పాల్గొన్నారు..

# టీబీ నిర్మూలనలో 3 గ్రామపంచాయతీలకు గుర్తింపు

**దరియాపూర్, పోతారం, ఇప్పలపల్లికి 'టీబీ ముక్తి పంచాయతీ' పురస్కారం**

**ముత్తారం, ప్రభాతవార్త:**

టీబీ నిర్మూలన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు ముత్తారం మండలంలోని దర్యాపూర్, పోతారం, ఇప్పలపల్లి గ్రామపంచాయతీలకు 2024, 2025 సంవత్సరాలకు 'టీబీ ముక్తి పంచాయతీ' గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు దరియాపూర్ రాపెల్లి రాజయ్య, పోతారం ఊట్ల చరణ్, ఇప్పలపల్లి దాని ప్రభాకర్‌లను అభినందించారు. గ్రామస్థాయిలో టీబీ కేసులను గుర్తించడం, పరీక్షలు నిర్వహించడం, బాధితులకు చికిత్స అందించడం, వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి



కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టినందుకు ఈ గుర్తింపు దక్కిందని తెలిపారు. టీబీ నిర్మూలనలో పంచాయతీ కార్యదర్శులు లక్ష్మ ణ్ బాబు, సతీష్, అంజలిలు భాగస్వామ్యమయ్యారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అమరేందర్ రావు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని యాదవ సంఘం అధ్యక్షుడిగా మోహన్ యాదవ్‌రెండవ సారి ఏకగ్రీవ ఎన్నిక

**మంథని ప్రభాతవార్త:**

మంథని మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా పర్షవేన మోహన్ యాదవ్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మంథని పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మండల యాదవ సంఘం సమావేశంలో మంథని మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా మోహన్ యాదవ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంజన సందనవేన రాజేందర్ యాదవ్, జిల్లా నాయకులు తొట్ల తిరుపతి యాదవ్, పర్షవేన బకన్నయ్య యాదవ్, ఉడుత పర్వతాలు యాదవ్ తదితరులు మోహన్ యాదవ్‌కు అభినందనలు తెలిపారు.యాదవ సంఘం బలోపేతానికి, సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షి ంచారు. రెండోసారి తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘం



నాయకులు, సభ్యులకు మోహన్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో యాదవుల అభివృద్ధికి కృషి చేస్తానని మోహన్ యాదవ్ తెలిపారు. అదేవిధంగా మంథని మండలంలోని యాదవుల కోసం వారికి ప్రభుత్వ పరంగా రావలసిన సహకారాన్ని లబ్ధి పొందే అవకాశాన్ని మంత్రి శ్రీధర్ బాబు ద్వారా అందించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆర్.జి3, ఎపిఎ ఏరియాలో కార్పొరేట్ టార్గెట్ కమిటీ పర్యటన

**రామగిరి ప్రభాతవార్త**

రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గురువారం కార్పొరేట్ టార్గెట్ కమిటీ పర్యటించింది. పర్యటనలో భాగంగా కార్పొరేట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ విభాగం జనరల్ మేనేజర్, కమిటీ కన్వీనర్ జి.దేవేందర్, ఉపరితల గనుల విభాగం జనరల్ మేనేజర్ పి.ఎలీషా, భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ కె.యాదయ్య, ఐ అండ్ పి ఎం విభాగం జనరల్ మేనేజర్ యం.వి.నరసింహారావు, ఐఈ విభాగం ఎజిఎం సిహెచ్.వెంకయ్య, రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్ జె. వెంకట రమణ లతో పాటు ఇతర కమిటీ సభ్యులు జీఎం కార్యాలయం నందు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో పాటు ఏరియా లోని వివిధ గనుల, విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో 202728 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించాల్సి న లక్ష ్యం, ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి, రవాణా ఓ.బి (మట్టి వెలికితీత) మొదలగు అంశాల పైచర్చించారు.అదేవిధంగా 202728 ఆర్థిక సంవత్సరానికి గాను ఆయా భూగర్భ, ఉపరితల గనులకు కావలసిన యంత్రాలు, యంత్ర సామాగ్రి, పనిముట్లు, సదుపాయాలు అంశాలపై చర్చించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేయాలని, భద్రత తో ఉత్పత్తిని సాధిస్తూ సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజిఎంలు




ఎం.రామ్మోహన్, బండి సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్లు ఎ.ఉదయ భాస్కర్, దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, కె.జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజినీర్లు జ్ఞాన సంబంధన్, ప్రకాష్, మేనేజర్లు రావుల పాపయ్య, భరత్ కుమార్, కార్పొరేట్ కమిటీ సభ్యులు సిహెచ్. గాబ్రియల్ రాజు, రామకృష్ణ, గంగాధర్, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల హద్దుల నిర్ధారణకు రీసర్వే కీలకం

**తహసీల్దార్ మధుసూదన్ రెడ్డిరీసర్వే వివరాలను భూస్వాములు సరిచూసుకోవాలని సూచన**



**ముత్తారం, ప్రభాతవార్త:**

భూముల హద్దులు, భూ వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నమోదు చేసేందుకు భూ భారతి రీసర్వే చేపడుతున్నట్లు ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో భూభారతి రీసర్వేపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రీసర్వేకు సంబంధించిన అంశాలను గ్రామస్తులకు వివరించారు. ఏడీ సోమేశ్వర్‌రావు రీసర్వే విధానం, భూముల హద్దుల గుర్తింపు, పట్టా పాస్‌బుక్‌ల ప్రాధాన్యాన్ని వివరించారు. భూ రికార్డుల్లో తప్పులు లేకుండా సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి వివరాలను నమోదు చేస్తారనితెలిపారు. రీసర్వే ప్రక్రియలో గ్రామస్తులు తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించి ఏవైనా పొరపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ సూచించారు. రీసర్వేకు గ్రామస్తులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ చరణ్, సర్వేయర్లు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎం ఆర్ పి ఎస్ మండల ఇన్‌ఛార్జిగా సిరిసిల్ల శంకర్

**ముత్తారం, ప్రభాతవార్త:**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) మండల ఇన్‌ఛార్జిగా



సిరిసిల్ల శంకర్ మాదిగ నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు గురువారం ఎం ఆర్ పి ఎస్ పెద్దపల్లి జిల్లా ఇన్‌ఛార్జి చెన్నూరు శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ముత్తారం మండల ఇన్‌ఛార్జిగా సిరిసిల్ల శంకర్‌ను నియమిస్తూ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల శంకర్ మాట్లాడుతూ తనను నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబాల రాజేందర్ మాదిగ, కన్నూరి ధర్మేందర్ మాదిగ, రాజన్న గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగం పెరిగినా అంతరాయం లేకుండా సరఫరా

**శేఖల్ల సబ్‌స్టేషన్‌లో 15 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్, 11 కేవీ సర్క్యూట్ బ్రేకర్ ప్రారంభం**

**జగిత్యాల విద్యుత్ సర్కిల్ ఎస్ఈ బొంకురి సుదర్శనం**

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**

విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులకు అంతరాయం లేని, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని జగిత్యాల విద్యుత్ ఎస్ఈ బొంకురి సుదర్శనం తెలిపారు.గొల్లపల్లి సబ్‌డివిజన్ పరిధిలోని చిల్వకోడూరు సెక్షన్ శేఖల్ల సబ్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 1!!5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్, 11 కేవీ సర్క్యూట్ బ్రేకర్‌ను గురువారం ఎస్ఈ సుదర్శనం, డీఈ కొత్తూరి గంగారాం, ఎంఆర్‌టీ కన్స్ట్రక్షన్ డీఈ జి. శ్రీనివాస్‌లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. శేఖల్ల సబ్‌స్టేషన్ పరిధిలో గత కొంతకాలంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాలో అంతరాయం లేకుండా నూతన 1!!5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్, 11 కేవీ



సర్క్యూట్ బ్రేకర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నూతన పరికరాలు అందుబాటులోకి రావడంతో సబ్‌స్టేషన్ విద్యుత్ సరఫరా సామర్థం పెరగడంతో పాటు సరఫరా నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. దీంతో శేఖల్ల సబ్‌స్టేషన్ పరిధిలోని వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు.కార్యక్రమంలో గొల్లపల్లి ఏడీఈ పి. వరుణ్ కుమార్, ఎంఆర్‌టీ అధికారులు, ఏఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**ధర్మపురి, ప్రభాతవార్త.**

నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం ధర్మపురి మండలం నేరెళ్లలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన, కొనసాగుతున్న పనుల వివరాలను తెలుసుకుని, పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను అన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతరం ధర్మపురి పట్టణంలోని ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులతో పాటు 2027 గోదావరి పుష్కరాల కోసం నిర్మిస్తున్న పుష్కర ఘాట్ల పనులను కలెక్టర్ పరిశీలించారు. పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల భద్రతకు



అత్యంత ప్రాధాన్యం ఇస్తూ తాగునీరు, పారిశుద్ధం, విద్యుత్, రహదారులు, రాకపోకలు తదితర మౌలిక వసతులను ముందుగానే ఏర్పాటు చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ పి. మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి , తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీఓ రవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్‌లో కోడి పందాలపై పోలీసుల దాడి

**ఒక కోడి, నాలుగు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్‌ఫోన్లు, రూ.2 వేల నగదు స్వాధీనం**

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**

గొల్లపల్లి మండలం లక్ష్మీ పూర్ గ్రామ పరిధిలో కోడి పందాలు నిర్వహిస్తున్నారనే పక్కా సమాచారంతో ఎస్ఐ ఎం. కృష్ణసాగర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు ఎనిమిది మంది వ్యక్తులు కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులను గమనించిన వారు అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు.సంఘటనా స్థలంలో ఒక కోడి, నాలుగు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్‌ఫోన్లు, రూ.2 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులను గొల్లపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించి, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఎం. కృష్ణసాగర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో కోడి పందాలు, పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## రూ.12 కోట్లతో నిర్మాణానికి అనుమతులు

**సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీహరికి ఎమ్మెల్యే సత్యం కి కృతజ్ఞతలు**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం**

**డప్పు చప్పుళ్లతో , డీజే మోతలతో సత్యంకు ఘన స్వాగతం..**

**ఆకట్టుకున్న ఒగ్గుడోలు ప్రదర్శ**

**బోయిన్ పల్లి ప్రభాత వార్త**

బోయినిపల్లి మండల కేంద్రానికి మినీ స్టేడియం మంజూరు కావడంతో మండల యువత ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. మినీ స్టేడియం నిర్మాణానికి రూ.12 కోట్ల నిధులు మంజూరు కావడంపై యువత, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిధుల మంజూరుకు కృషి చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి సైతం పాలాభిషేకం చేశారు.మినీ స్టేడియం మంజూరులో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ చూపారని యువత పేర్కొన్నారు. యువతకు క్రీడా సౌకర్యాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మండల కేంద్రానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు



యువత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లు, ఉత్సాహభరిత నినాదాలతో సత్యంను ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే సత్యం యువతను ఉద్దేశించి మాట్లాడుతూ మినీ స్టేడియం నిర్మాణంతో బోయినిపల్లి యువతకు క్రీడల్లో మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో నిర్వహించిన ఒగ్గుడోలు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువత ఉత్సాహంగా పాల్గొనడంతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. మినీ స్టేడియం మంజూరు కావడం బోయినిపల్లి మండల అభివృద్ధిలో మరో ముందడుగు అని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్,మండల అధ్యక్షులు కొమ్మన బోయిన సువీన్ యాదవ్,మాజీ జడ్పీటీసీ బోలుమాల శంకర్,వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడికి సన్మానం

**చందుర్తి,/ ప్రభాతవార్త**

వేములవాడ ఆటో యూనియన్ అధ్యక్షునిగా ఎన్నికైన చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ను చందుర్తి సింగల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్ శాలువాతో బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ ఆటో యూనియన్ అధ్యక్షునిగా భారీ మెజార్టీతో గెలుపొందిన శ్రీనివాస్ గౌడ్ ఆటో కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తూ ప్రభుత్వ మన్ననలు



పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య నాయకులు పసుల ప్రణయ్.లాండే సత్తయ్య, పసుల సంతోష్. ఎండీ.నదీమ్. గసికంటి సంతోష్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## బాధిత కుటుంబానికి అండగా ఆర్‌జీపీ సేవా సమితి

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**

అనారోగ్యం, ఇతర కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఓదార్చే మాటల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని పాటిస్తూ రాఘవపట్నం ఆర్‌జీపీ సేవా సమితి సభ్యులు ఆదర్శంగా నిలుస్తున్నారు.మండలం లోనిగంగాదేవిపల్లెకు చెందిన తునికి ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ విషయాన్ని ఆర్‌జీపీ సేవా సమితి సభ్యులు సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేయడంతో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువకులు, పెద్దలు స్పందించి విరాళాలు అందించారు.సేకరించిన రూ.19 వేల ఆర్థిక సహాయాన్ని ఎల్లయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొలకాని జలంధర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం మానవతకు నిదర్శనమన్నారు. సహాయం అందించిన దాతలను అభినందించారు.కార్యక్రమంలో కాసారపు ప్రవీణ్ గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, వూట్కూరి సురేందర్ రెడ్డి, కాళ్ల రమేష్, ఏండ్రికాయల గంగాధర్, బోయపోతు రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ధర్మపురి, ప్రభాతవార్త:**

ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దామెర రామ్ సుధాకర్ రావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా రామ్ సుధాకర్ రావు మాట్లాడుతూ రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న రోగులకు అండగా నిలవడంతో పాటు వారి కుటుంబాల్లో వెలుగు నింపవచ్చని అన్నారు. మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రక్తదానం చేసిన కార్యకర్తలను అభినందించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిబి ముక్త్ గ్రామాలకు....గోల్డ్ సర్టిఫికెట్ ప్రధానం

**వీణవంక, ప్రభాత వార్త:**



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమములో భాగంగా మండలములోని వీణవంక, ఎలబాక, లస్మక్కపల్లి ,కొండపాక తో 21 గ్రామాలు టిబి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దబడినందున గురువారం కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఆయా గ్రామాల సర్పంచులకు గోల్డ్ సర్టిఫికెట్లను జిల్లా పంచాయితీ అధికారి జగదీశ్వర్ ,జిల్లా వైద్యాధికారి రాజగోపాల్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు, ఎంపిడిఓ ప్రభాకర్ ల చేతుల మీదుగా అందజేశారు.

## తరగతి బోధనలో
# డిజిటల్ సాంకేతికతను భాగం చేయాలి

### విద్యార్థుల్లో గణిత నైపుణ్యాల మెరుగుదలకు డిజిటల్ వనరుల వినియోగం : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తరగతి గది బోధనతో డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా అనుసంధానం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజినీ రింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న డిజిటల్ అక్షరాస్యత శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణలో అందిస్తున్న అంశాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని, ఖాన్ అకాడమీ మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన డిజిటల్ బోధన అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి నిర్దేశిత అభ్యసన ఫలితాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఖాన్ అకాడమీ అందించే డిజిటల్ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ విద్యార్థుల అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు గుర్తించి, వారి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. డిజిటల్ సాధనాలను విద్యార్థుల అభ్యసన అవసరాలకు అనుగుణంగా వినియోగించడం ద్వారా గణిత నైపుణ్యాలను మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు. శిక్షణలో పొందిన జ్ఞానాన్ని పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యసనలో ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంఓ డాక్టర్ పి.ఎం. షేక్ ఉపాధ్యాయులకు శిక్షణకు సంబంధించిన అంశాలపై మార్గదర్శకత్వం అందించారు. పెద్దపల్లి జిల్లాలోని 14 మండలాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారు. విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సంక్షేమ నిధికి
# రూ.200 కోట్లు కేటాయించాలి

### టీయూడబ్ల్యూజే హెచ్ (143) రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ్ణ
### స్థలాలు, హెల్త్ కార్డుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమం కోసం గత ప్రభుత్వాల హయాంలో తీసుకున్న చర్యలను కొనసాగిస్తూ ప్రస్తుత ప్రభుత్వం తన హామీలను నెరవేర్చాలని టీయూడబ్ల్యూజే హెచ్ (143) రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ కోరారు. గురువారం ఆయన జిల్లాలోని తన స్వగ్రామం వంతనికి వెళ్లి హైదరాబాద్ తిరిగి వెళుతున్న సమయంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులను పునరుద్ధరించాలని సూచించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుతో పాటు జర్నలిస్టు సంక్షేమ నిధిని రూ.200 కోట్లకు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. గత బీఆరఎస్ ప్రభుత్వం సంక్షేమ నిధికి రూ.42 కోట్లు సమకూర్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడేళ్లలో నిధికి ఒక్క రూపాయి కూడా జమ కాలేదని ఆరోపించారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు అందించే ఆర్థిక సహాయాన్ని రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షలకు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆ హామీ కార్యరూపం దాల్చలేదన్నారు. జర్నలిస్టుల గృహ వసతి కోసం గతంలో హౌసింగ్ సొసైటీ ద్వారా 60 శాతం మందికి ఇళ్ల స్థలాలు అందించారని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు ఇళ్ల స్థలాల విషయంలో ముందడుగు పడలేదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున కార్యాచరణ కొనసాగుతుందని, త్వరలో జిల్లా కార్యవర్గాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా స్థాయి సమావేశాలతో పాటు రాష్ట్రస్థాయి మహాసభలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. సమావేశం అనంతరం జిల్లాకు చెందిన జర్నలిస్టులు అల్లం నారాయణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొట్టె సదానందం, అంకరి ప్రకాష్, కాల్వ రమేష్, నరేంద్ర చారి, శిలారపు కిషన్, కొయ్యడ తిరుపతి, తూర్పాటి శ్రీనివాస్, దొమ్మటి రాజేష్, కత్తెర్ల తిరుపతి, తిర్రి తిరుపతి, మేకల సంతోష్, కళ్యాణ్, సతీష్, తిర్రి సుధాకర్, లక్ష్మణ్, తిర్రి శంకర్, అంజయ్య, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాన్స్‌ఫార్మర్ సామర్థం పెంపు పనులు పూర్తి

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త** : పెద్దపల్లి సర్కిల్ శ్రీరాంపూర్ సెక్షన్ పరిధిలోని 33/11 కేవీ మీర్జాంపేట్ సబ్‌స్టేషన్‌లో 3.15 ఎంవీఏ సామర్థం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 5 ఎంవీఏకు పెంచే పనులు విజయవంతంగా పూర్తయినట్లు మండల ఏ ఈ ఈ. శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపెరిగిన 5 ఎంవీఏ సామర్థం ద్వారా మీర్జాంపేట్ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న వ్యవసాయ విద్యుత్ డిమాండ్‌కు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవకాశం కలుగుతుందని, ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే అధిక విద్యుత్ డిమాండ్ పరిస్థితుల్లో రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మీ ర్జంపేట సర్పంచ్ శైలజ మోట్లపల్లి సర్పంచ్ మనోహర్ రావులు సందర్భంగా ఎమ్మెల్యే విజయ రామారావు కు కృతజ్ఞతలు తెలిపారు

## ఒకే నంబర్‌తో పోలీస్ వాహనం, ప్రైవేట్ కారు..




**జగిత్యాల టౌన్,ప్రభాత వార్త** పోలీస్ వాహనానికి కేటా యించిన టీఎస్ 09 పిఏ 3659 నంబర్‌తోనే ఒక ప్రైవేట్ స్విఫ్ట్ కారు కూడా రోడ్లపై తిరుగు తోంది. అంతేకాకుండా, ఆ ప్రైవేట్ కారు వెనుక భాగంలో"పోలీస్" అనే బోర్డు ను కూడా ఏర్పాటు చేసుకున్నారు.గతంలో 2020 మార్చి 16న నమోదైన ఓవర్‌స్పీడ్ చలాన్‌లో ప్రైవేట్ కారు ఫొటోతో పాటు ఇదే పోలీస్ వాహనం నంబర్ ఉన్నట్లు తెలుస్తోంది.ఒకే నంబర్‌తో పోలీస్ వెహికల్, ప్రైవేట్ కారు రెండూ ఎలా తిరుగుతున్నాయి? దీనిపై అధికారులు స్పందించి, తక్షణమే పూర్తి వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉంది.



# సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను సస్పెండ్ చేయాలి

### శాంతియుత నిరసనలో పాల్గొంటా పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్ల జేఏసీ డిమాండ్లకు మద్దతు ప్రకటించిన చైర్మన్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** శాంతియుతంగా నిర్వహించనున్న ముస్లిమ్స్ జేఏసీ నిరసన కార్యక్రమానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పేర్కొన్నారు. శుక్రవారం జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ముస్లిమ్స్ జేఏసీ పెద్దపల్లి ప్రతినిధులు గురువారం ఆయనను కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు సంబంధించిన జేఏసీ డిమాండ్లపై చేపడుతున్న కార్యక్రమంలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇతర కార్యక్రమాలు ఉన్నప్పటికీ నిరసనకు హాజరై సమాజంతో కలిసి తన సంఘీభావాన్ని తెలియజేస్తానని చైర్మన్ మల్లయ్య స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలనే డిమాండ్‌కు మద్దతుగా కార్యక్రమంలో పాల్గొంటానని వెల్లడించారు. ఆహ్వానాన్ని స్వీకరించి నిరసనలో పాల్గొంటామని హామీ ఇచ్చినందుకు ముస్లిమ్స్ జేఏసీ ప్రతినిధులు మున్సిపల్ చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్
# పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు ఆదేశం
### అక్టోబర్ 11 నుంచి 17 వరకు 10వ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో అక్టోబర్‌లో నిర్వహించనున్న 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పరీక్షల నిర్వహణకు చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, ప్రశ్నపత్రాల భద్రత, విద్యుత్, వైద్య సేవలు, పారిశుద్ధం, తాగునీరు, పరీక్షా సిబ్బంది, జవాబు పత్రాల తరలింపు తదితర అంశాలపై చర్చించారు. పెద్దపల్లి పట్టణంలోని జెడ్ పీ హెచ్ ఎస్ బాలికల, బాలుర పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అక్టోబర్ 11న వృత్తి విద్యా కోర్సుల పరీక్షలు, 12 నుంచి 17వ తేదీ వరకు ప్రధాన థియరీ పరీక్షలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 23 నుంచి 30వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బంది, హోంగార్డులతో బందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సీఆర్‌పీసీ అమలు చేయాలని సూచించారు. ప్రశ్నపత్రాల కోసం పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి, నిర్ణీత విధానంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పరీక్షలు పూర్తైన తర్వాత జవాబు పత్రాలను ప్రతిరోజు సీల్ చేసిన బండిళ్లుగా పోస్టల్ శాఖకు అప్పగించాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, వైద్య సిబ్బంది, ప్రథమ చికిత్స, ఓఆరఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పరిశుభ్రత, సురక్షిత తాగునీటి ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, పరీక్షా గదుల్లో ముందస్తుగా క్రిమిసంహారక ద్రావణం పిచికారీ చేయించాలని ఆదేశించారు. సిబ్బంది కొరత ఉంటే జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమన్వయం చేసుకుని అవసరమైన సిబ్బందిని సమకూర్చాలని సూచించారు. సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా 10వ తరగతి పరీక్షల అధికారి రాంరెడ్డి, విద్యాశాఖ, పోలీస్, వైద్య, మున్సిపల్, విద్యుత్, పోస్టల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శిక్షణతో నైపుణ్యం..
# ఉద్యోగంతో భవిష్యత్తుకు బాట

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,
### ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభకు అభినందనలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** శిక్షణతో నైపుణ్యం పెంచుకొని ఉద్యోగాల్లోకి అడుగుపెడుతున్న ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు భవిష్యత్తులో మరింతగా రాణించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు గ్రాన్యూల్ ఫార్మా ఇండియా లిమిటెడ్ సంస్థలో 75 రోజుల శిక్షణను పూర్తి చేసుకున్నారు. త్వరలో ఉద్యోగాల్లో చేరనున్న విద్యార్థులు గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ప్రముఖ సంస్థలో శిక్షణ పూర్తి చేసి ఉద్యోగాలు పొందడం అభినందనీయమని అన్నారు. ఉద్యోగ జీవితంలో క్రమశిక్షణ, బాధ్యత, అంకితభావానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సంస్థకు మంచి పేరు తీసుకురావడంతోపాటు వ్యక్తిగత నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని తెలిపారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి పనిచేస్తే వృత్తిపరంగా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలను మరింత విస్తరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రముఖ ఫార్మా సంస్థలో శిక్షణ పూర్తి చేసి ఉద్యోగాల్లో చేరడం సంతోషకరమని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రాన్యూల్ ఫార్మా ఇండియా లిమిటెడ్‌లో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ లో పోషణ మాసం అవగాహన

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మహిళలు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహార ప్రాముఖ్యతపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం అంగన్వాడీ సూపర్వైజర్ ఇస్రత్ సుల్తానా ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని హాజరై గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ సమతుల్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పాలు ఇతర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. గర్భిణీలు బాలింతలు తమ ఆరోగ్యంతో పాటు శిశువు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.అదేవిధంగా, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత మహిళలు, పిల్లల సంక్షేమం



కోసం ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలు, గురించి వివరించారు.గర్భిణీలకు శ్రీమంతాలు పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఉప సర్పంచ్ విజయలక్షి ్మ, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు ధనలక్షి ్మ, ఇందిరా, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎండీ ఇన్‌చార్జి ఎస్సైగా అరుణ్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**



ఎల్ఎండీ పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జి ఎస్సైగా జె.అరుణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయనను ఎల్ఎండీ పోలీస్‌స్టేషన్‌కు అటాచ్ చేయడంతో కొత్త బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ విధులు నిర్వహిస్తానని ఇన్‌చార్జి ఎస్సై జె.అరుణ్ తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను నేరుగా పోలీసులకు తెలియజేయాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను అరికట్టడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని ఆయన పేర్కొన్నారు.

## పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయించండిఅధికారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

మానకొండూర్ నియోజకవర్గం పరిధిలో చేపట్టిన పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో పంచాయతీరాజ్ రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ, వీవో భవనాల నిర్మాణాల పురోగతిపై ఆయా మండలాల ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.వివిధ మండలాల్లో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. రోడ్ల నిర్మాణ పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లను గుర్తించి, నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల నిర్మాణ పనులకు నిధుల అవసరం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు,



వీవో భవనాల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపీడీవోలు వై. శశికళ (ఇల్లంతకుంట), పి. అనిత (శంకరపట్నం), డి. శ్రీనివాస్ (తిమ్మాపూర్), వి. సురేందర్ (గన్నేరువరం), పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజినీర్ ఎం.ఏ. రహమాన్, కార్యనిర్వాహక ఇంజినీర్లు జనార్దన్, వై. సుదర్శన్ రెడ్డి, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు ఎస్. వెంకటరమణ, కె. రవి ప్రసాద్, ఎస్. మంజులాభార్గవి, ఏఈలు ఎ. రాజేష్, ఎం. ప్రవీణ్, ఏ. స్నేహజ్యోతి, కె. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఏసేంట్రా 2కె 26.

**తిమ్మాపూర్, ప్రభాత వార్త**

:విద్యార్థుల్లోని సాంకేతిక, సృజనాత్మక ప్రతిభను వెలికితీసే లక్ష ్యంతో క కరీంనగర్‌లోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు ఎసెంట్రా2కె26 ఘనంగా ముగిసిందని కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.అక్టోబర్ 6 నుంచి 8వ తేదీ వరకు మూడు రోజులపాటు నిర్వహించిన ఈ సాంకేతిక ఉత్సవంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సాంకేతిక, సృజనాత్మక ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీసేలా వివిధ సాంకేతిక పోటీలు, కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా టెక్నికల్ క్విజ్, బ్లైండ్ ఇంజినీర్, పోస్టర్ ప్రదర్శన, ప్రాజెక్టుల ప్రదర్శన తదితర సాంకేతిక పోటీలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకతను ప్రదర్శించారు. సాంకేతిక కార్యక్రమాలతో పాటు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యార్థులను విశేషంగా అలరించాయి.వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు,




సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఎసెంట్రా2కె26 మంచి వేదికగా నిలిచిందన్నారు.ఎసెంట్రా2కె26 విజయవంతం కావడానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వివిధ కళాశాలల నుంచి పాల్గొన్న విద్యార్థులందరికీ కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ సభ్యులు విశ్వనాథ్ వినోద్, సి.హెచ్. ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఏ. వెంకట రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటల రాజేందర్ కు ఎన్ హెచ్ఎం జేఏసీ నాయకుల వినతి

**మానకొండూర్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఎన్ హెచ్ఎం సమస్యలను పరిష్కరించాలని ఎన్ హెచ్ ఎం జేఏసీ నాయకులు మల్కాజిగిరి ఎంపీ, మాజీ రాష్ట్ర మంత్రి ఈటల రాజేందర్ ను గురువారం మర్యాదపూర్వకను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు డాక్టర్. శ్రీనివాస్, డాక్టర్. వెంకటేష్, డాక్టర్, కుమార్, డాక్టర్. పుల్లారావు, డాక్టర్. శ్రవిక, డాక్టర్. వనజ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించినట్లుగానే తెలంగాణలో కూడా ఎంఎల్హెచ్పీలు, సెకండ్ ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు సహా అన్ని కేడర్ల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. రాజస్థాన్, కేరళ వంటి రాష్ట్రాల్లో చేసిన విధంగా తెలంగాణలో కూడా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు జాబ్ సెక్యూరిటీ కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే పీఆర్సీ ప్రకారం వేతన సవరణ అమలు చేయాలి డిమాండ్ చేశారు. ప్రతి నెలా 1వ తేదీన జీతం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి, ప్రమాదాలకు గురైన వారికి సమగ్ర బీమా



సౌకర్యం కల్పించాలి తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించి, తమ డిమాండ్లు న్యాయమైనవని, పార్లమెంటులో సంబంధిత వేదికలపై తమ గళాన్ని వినిపిస్తానని హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు.

### గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఎరకల శ్రీనివాస్ గౌడ్

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామ సర్పంచ్ ఎరకల శ్రీనివాస్ గౌడ్ ను తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మానకొండూరు మండల అధ్యక్షుడిగా నియమించినట్లు గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్గొండ తిరుపతి గౌడ్ గురువారం నియమక పత్రాన్ని అందజేశారు. గత కొంతకాలంగా ఎరుకల శ్రీనివాస్ గౌడ్ మండలంలో గౌడ సంక్షేమం కోసం చేస్తున్న సేవలకు గుర్తించి నూతన బాధ్యతను అప్పగించినట్లు నల్గొండ తిరుపతి గౌడ్ తెలిపారు. తమ నియామకానికి సహకరించిన గౌడ సంక్షేమం సంఘం జిల్లా, మండల నాయకులకు మండల అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

### గ్రీన్ కో ఎనర్జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్స్ అందజేత.

**.మండల విద్యాధికారి ఆర్. శ్రీనివాస్**




**మానకొండూరు, ప్రభాతవార్త :**

మానకొండూర్ మండలంలోని లింగాపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలల్లో "గ్రీన్ కో ఎనర్జీ ఫౌండేషన్" సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్స్ ల్యాబ్ ను విద్యార్థుల కోసం ఏర్పాటు చేశారు. మానకొండూరు మండల విద్యాధికారి ఆర్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని కంప్యూటర్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం గ్రీన్ కో ఎనర్జీ ఫౌండేషన్ సంస్థ అధినేతలు ఉచితంగా కంప్యూటర్స్ ను విద్యార్థులకు అందించడం పట్ల ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాసజియ్యంగార్, గ్రామ ఉపసర్పంచ్ తాళ్ల వెంకటేశం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సరిత, గ్రీన్ కో ఎనర్జీ ఫౌండేషన్ సంస్థ అధికారులు ఎండి.ఎస్.జి. భాషా, ఎం..మధుప్రియ, మేఘన, ఆర్.సంజీవరెడ్డి, వి.అజిత్, ఎం .సందీప్, కే.రాజవర్ధన్ , కే.శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### గట్టుదుద్దనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కిన్నెర శ్రీనివాస్

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని గట్టుదుద్దనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కిన్నెర శ్రీనివాస్ ను నియమించినట్లు గురువారం తెలిపారు. మానకొండూరు ఎమ్మెల్యే, టి పి సి సి రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ద్యా వ శ్రీనివాస్ రెడ్డి, మానకొండూర్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు సముద్రాల లక్ష ్మణ్, ఎస్సీసిల్ మండల అధ్యక్షులు కనకం అశోక్ మానకొండూరు మండల నాయకులు రేమిడి శ్రీనివాసరెడ్డి, కనకం కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రివ్యూలు తప్ప లాభాలు ప్రకటించని ప్రభుత్వం, యాజమాన్యాలు

రామగిరి ప్రభాతవార్త

గత ఆర్థిక సంవత్సరం గడిచి ఆరు నెలలు గడిచిన ఇప్పటికి యాజమాన్యం కానీ ప్రభుత్వం కానీ లాభాలు ప్రకటించకుండా సింగరేణి కార్మికులతో దోబూచులాడుతున్న విధానాలకు నిరసనగా పలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఆర్ జి త్రీ లోని ఓ సి పి 2 లో ప్లకార్డులతో నినాదలిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ సెక్రటరీ దొమ్మటి కొమురయ్య మాట్లాడుతూ సింగరేణి పై అధికారులు ఒకవైపు ప్రభుత్వం మరోవైపు రివ్యూలు పెట్టుకుంటూ బొగ్గు సప్లై గురించే మాట్లాడుకుంటున్నారే తప్ప గత ఆర్థిక సంవత్సరం లాభాలపై కార్మికులకు చెప్పడం లేదని దసరా సమీపిస్తున్నందున లాభాలు చెప్పకపోవడం వల్ల సంస్థ ఆర్థిక పరిస్థితిపై కార్మికులకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని డిమాండ్ చేశారు. మరోవైపు ఏఐటీయూసీ గత నెల అగ్రిమెంట్ చేసుకున్నామని చెబుతున్నప్పటికీ వారు కూడా వినతి పత్రాలు ఇవ్వడం వెనుక అర్థమేమిటో తెలియడం లేదని మిగతా డిమాండ్ల అమలు పరిస్థితి ఏమిటో కార్మికులు అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటికీ ఐఎన్టియుసి లాభాలపై నోరు మెదపకపోవడం చూస్తుంటే ప్రభుత్వం చెప్తే తప్ప మాట్లాడలేని పరిస్థితిలో ఉన్న ఐ ఎన్ టి యు సి ఒకవేళ గెలిస్తే పరిస్థితి ఏమిటో కార్మికులు అర్థం చేసుకోవాలన్నారు. గత వారమే యాజమాన్యం బోర్డు సమావేశం నిర్వహించుకున్నదని, రెండు రోజుల క్రితం బట్టి విక్రమార్క రివ్యూ నిర్వహించినా లాభాలపై నోరు విప్పాలేదంటే సంస్థ ఆర్థిక



పరిస్థితిపై కార్మికుల ఆందోళనలకు సమాధాన చెప్పాలన్నారు. మరోవైపు ఇటీవల బకాయిలపై పోరాడుతున్న టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు వారి హయాంలో ఎందుకు పెండింగ్ పెట్టారో చెప్పాలన్నారు. అన్ని గనులపై కార్మిక సంఘాల నిరసనలు ఆందోళనలతో గనులపై పారిశ్రామిక సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉన్నందున యాజమాన్యం వెంటనే సంస్థ లాభాలను ప్రకటించాలని ప్రభుత్వం తన వంతు వాటాను మరియు సొంత ఇంటి కలపై దసరా కానుకగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడలను తీసుకువస్తే పరోక్షంగా కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో వాటిని అమలు చేస్తున్నట్లు అనిపిస్తున్నదని అందుకే కార్మికుల సీఎంపిఎఫ్ లెక్కలను కూడా చెప్పడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మరగోని వెంకటేశ్వర్లు, అసరీ మహేష్, రమణా రెడ్డి, రాయమల్లు, మీనయ్య, శ్రీనివాస్, సునీల్, రవికిరణ్, సుధాకర్, భీమన్న, రవీందర్. కార్మికులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పది శాతం లాభాల వాటా చెల్లించాలి

డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు వినతి

ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు పది శాతం లాభాల వాటాని చెల్లించాలని,సింగరేణి కాలర్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్ సి సి డబ్ల్యూ యు ఐ ఎఫ్ టి యు) ఆకుల వెంకన్న ఆధ్వర్యంలో గురువారం ప్లానింగ్ !! ప్రాజెక్ట్ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు కు ఆర్ జి త్రి జిఎం సుంకర మధుసూదన్ ఏ ఎల్ పి జిఎం నాగేశ్వరరావు కు వినతి పత్రం అందజేశారు. సింగరేణి యాజమాన్యం 2025 26 సంవత్సరానికి సంబంధించిన లాభాలను నేటి వరకు ప్రకటించలేదనీ ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 10 శాతం లాభాల వాటానీ కేటాయించాలి పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో పర్మనెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారనీ,కానీ సింగరేణి యాజమాన్యం కేవలం పర్మనెంట్ కార్మికులకు పెద్ద మొత్తంలో లాభాల వాటాను కేటాయిస్తుందని, గత సంవత్సరం వచ్చిన లాభాలలో 34!!



వాటాను చెల్లించిందనీ,సింగరేణికి వచ్చే లాభాలలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ ఉన్నప్పటికీ సింగరేణి యాజమాన్యం అతి తక్కువ వేతనాలు చెల్లించడం ద్వారా సింగరేణి సంస్థలు కోట్ల రూపాయల లాభాలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్ట్ కార్మికులకు కూడా 10 శాతం లాభాల వాటని కేటాయించాలని ఈ వినతిపత్రంలో పేర్కొన్నారు ఆయన వెంట గోదావరి కార్మిక సంఘం నాయకులు రాయమల్లు పాల్గొన్నారు.

## బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు మంథని ప్రథమ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర సుధారాణి

రామగిరి ప్రభాతవార్త

బాలికలు తమ హక్కులు, రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మంథని ప్రథమ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర సుధారాణి సూచించారు. ఈనెల 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మంథని న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో రామగిరి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు అందుబాటులో ఉన్న న్యాయ పరిరక్షణ, ఉచిత న్యాయ సేవలు, తమ హక్కులను తెలుసుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. బాలికలు ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా చట్టపరమైన సహాయం




పొందాలని, తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి పీ. మంజుల, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రఘోత్తం రెడ్డి, రామగిరి ఎస్ఐ తాడవేని శ్రీనివాస్ న్యాయవాదులు శశిభూషణ్ కాచే,మంథని శ్రీనివాస్, ఎండీ.షబానా, అశోక్ రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

## రామగిరిలో నిఘా పటిష్టం సీసీ కెమెరాలకు రూ.80 వేల విరాళం

రామగిరి ప్రభాతవార్త

నేరాల నియంత్రణ, ప్రజల భద్రతలో కీలకంగా మారిన సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను రామగిరిలో మరింత బలోపేతం చేసేందుకు ఎస్సీసీసీఎల్ ఆర్జీ 3 ఏరియా సివిల్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ రూ.80 వేల విరాళం అందజేసింది. ఈ మొత్తంతో పోలీస్‌స్టేషన్ పరిధిలో పనిచేయని పాత సీసీ కెమెరాలకు మరమ్మతులు చేపట్టడంతోపాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. అసోసియేషన్ ప్రతినిధులు గురువారం రూ.80 వేల మొత్తాన్ని రామగిరి ఎస్ఐ తాడవేని శ్రీనివాస్‌కు అందజేశారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను నిరంతరం పర్యవేక్షి ంచేందుకు, నేరాలు జరగకుండా ముందస్తు



నిఘా కొనసాగించేందుకు అవకాశం ఉంటుంది. అలాగే దొంగతనాలు, ప్రమాదాలు, ఇతర ఘటనలు జరిగినప్పుడు కెమెరా ఫుటేజీ కీలక ఆధారంగా ఉపయోపడుతుంది. నేరస్తులను గుర్తించడం, కేసుల దర్యాప్తులో ఆధారాలను సేకరించడం, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం వంటి అంశాల్లో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషించనున్నాయి.

**మంథని నూతన మున్సిపల్ కార్యాలయ పనులను పరిశీలించిన చైర్మన్**

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న నూతన మున్సిపల్ కార్యాలయ భవనం పనులను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ , పాలక వర్గ సభ్యులతో కలసి పరిశీలించారు. గురువారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంపత్ రావు, డిప్యూటీ ఇంజనీర్ నరసింహస్వామి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, అసిస్టెంట్ మోనిక తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ గారు వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, నూతన మంథని మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, అతి త్వరలో ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చైర్మన్ తెలిపారు. నూతన మున్సిపల్ కార్యాలయంతో పాటు 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, 90 అడుగుల రోడ్డు విస్తరణ వంటి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పుష్కర ఘాట్ల అభివృద్ధి, ఇతర మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. మంథని పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ఒక సంవత్సరం లోపు ప్రధాన అభివృద్ధి పనులను పూర్తి చేసి మంథనిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి గారు, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్ జి త్రీ సెక్యూరిటీ అధికారిగా కోల శ్రీనివాస్ గౌడ్

రామగిరి ప్రభాతవార్త



రామగుండం సింగరేణి ఆర్ జి త్రీ సెక్యూరిటీ అధికారిగా కోల శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. ఇదే డివిజన్ లో ఆర్ అండ్ ఆర్ విభాగంలో అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న కోలా శ్రీనివాస్ గౌడ్ ను ఆర్ జి త్రి ఏరియా సెక్యూరిటీ అధికారిగా బదిలీ చేస్తూ సింగరేణి యజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఆర్ జి త్రీ సెక్యూరిటీ అధికారిగా విధులు నిర్వహించిన షబ్బీరుద్దీన్ ను ఒడిశాలోని నైని బ్లాకు బదిలీ చేశారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ అంకిత భావంతో పనిచేస్తూ సహచరులు, అధికారులు కార్మికులతో సమన్వయం తో ముందుకు సాగుతున్న శ్రీనివాస్ గౌడ్ కు ఈ బాధ్యతలు అప్పగించడం పై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టీబీ నిర్మూలనలో జల్లారం గ్రామపంచాయతీకి గుర్తింపు టీబీ ముక్తి పంచాయతీ పురస్కారం

రామగిరి ప్రభాతవార్త



టీబీ నిర్మూలన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతీకి 2024, 2025 సంవత్సరానికి 'టీబీ ముక్తి పంచాయతీ' గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా గురువారం అదనపు కలెక్టర్ బి శ్రీరాములు చేతుల మీదుగా గ్రామా సర్పంచ్ తాండ్ర యమునా శ్రీనివాస్, ఎంపీడీవో శైలజ రాణి పురస్కార పత్రాలు అందుకున్నారు. గ్రామస్థాయిలో టీబీ కేసులను గుర్తించడం, పరీక్షలు నిర్వహించడం, బాధితులకు చికిత్స అందించడం, వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టినందుకు ఈ గుర్తింపు దక్కిందని తెలిపారు. టీబీ నిర్మూలనలో పంచాయతీ కార్యదర్శి ఎండి నజ్మా, మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ భాగస్వామ్యం అయ్యారు.

## వికాస్ విద్యా సంస్థల్లో స్వాగత సభ.

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 08( ప్రభాత వార్త



):సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని రాయిని గూడెం వికాస్ విద్యాసంస్థల్లో గురువారం నూతన ఫార్మసీ విద్యార్థుల స్వాగత సభ బీఈడీ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.నూతన ఫార్మసీ విద్యార్థుల స్వాగత సభ, బీఈడీ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఫార్మసీ సభకు మహారాష్ట్ర ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.ఎస్. సుధాకర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని 120 ఫార్మసీ కళాశాలల్లో వికాస్ కాలేజ్ టాప్ 10లో నిలవడం అభినందనీయమన్నారు. ఇటీవలే అమెరికాలోని నార్త్ కరోలినా యూనివర్సిటీతో శిక్షణ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఆడపు రమేష్ తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.అలాగే బీఈడీ కళాశాలలో జరిగిన బతుకమ్మ వేడుకలకు సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, హాజరయ్యారు. గత 24 ఏళ్లుగా నాణ్యమైన విద్యను అందిస్తూ వికాస్ విద్యాసంస్థలు ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కే. రామదాసు, కరస్పాండెంట్ సాదినేని శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్స్ డాక్టర్ సుభాషిని రెడ్డి, సతీష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నీలమ్మ, ఏఓ గోలి వాసవి దత్త, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జిల్లా రెడ్‌క్రాస్ డైరెక్టర్‌గా ఎన్నికైన ప్రభాకర్‌రెడ్డికి సన్మానం

అడ్డగూడూరు, అక్టోబర్ 08 (ప్రభాతవార్త):



అడ్డగూడూరు మండలం నుంచి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా డైరెక్టర్‌గా ఎన్నికైన కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డిని ఆయన స్వగ్రామమైన చౌల్లరామారం బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాసేవ పట్ల అంకితభావంతో పనిచేస్తూ గ్రామానికి, మండలానికి మంచి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. రెడ్‌క్రాస్ ద్వారా మరింత విస్తృతంగా సేవలందించి ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందుల రేణుక కిరణ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఉప్ప సర్పంచ్ తోట కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పోగుల నర్సి రెడ్డి, నాయకులు, మెట్టు భాస్కర్ రెడ్డి, తోట భాస్కర్ రెడ్డి, కూకట్ల రాజు, ననుబోతు లింగయ్య, గూడెల్లి బాబు, బాకీ విజయ్ కుమార్, మందుల చంటి, తోట నర్సి రెడ్డి రెడ్డి, కోడెల బయ్యలు, మెట్టు శేఖర్ రెడ్డి, తోట సత్తిరెడ్డి , మందుల ప్రశాంత్, కోడల రజనీకాంత్ , కమ్మంపాటి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముస్కానిపేట ఆలయాల్లో చోరీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త


మండలం ముస్కానిపేట గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి దేవాలయం,ఎల్లమ్మ గుడిలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు.ఈ నెల 6వ తేదీ రాత్రి 7 గంటల నుంచి 7వ తేదీ ఉదయం 6 గంటల మధ్య హుండీ తాళాలు పగలగొట్టి నగదు,ఆభరణాలను అపహరించారు.విషయం తెలుసుకున్న ఇల్లంతకుంట ఎస్ఐ ఎం.ఉపేంద్రచారి సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టారు.ఆలయ పరిసరాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి నిందితులను గుర్తించారు.ఎర్రనర్సుపల్లి గ్రామానికి చెందిన రాగుల అనిల్,పల్లె వేణుగా గుర్తించిన పోలీసులు గురువారం వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఎం.ఉపేంద్రచారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు,దుకాణాలు,వ్యాపార సంస్థలు,ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.నేరాల నియంత్రణతో పాటు నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

## త్రిపుర ఎన్నికల ఫలితాలే కాంగ్రెస్ నేతలకు చెంపపెట్టు

యాదగిరిగుట్ట అక్టోబర్ 08,(ప్రభాత వార్త ):

ఇటీవల జరిగిన త్రిపుర ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ నాయకులకు చెంపపెట్టు అని తెలంగాణ బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ కు ప్రతి

ఎన్నికల్లో వరుస పరాజయాలు ఎదురవుతుండటంతో కాంగ్రెస్ నేతలు ఈవీఎంలపై నిందలు వేస్తూ, "ఓట్ల చోరీ" పేరిట దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే డ్రామాలకు తెరతీశారని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ తీవ్రంగా మండి పడ్డారు.బ్యాలెట్ పేపర్ లో సైతం ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ఘోర పరాభవం ఎదురైందని ఆయన అన్నారు. త్రిపురలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 4,500లకు పైగా స్థానాల్లో బీజేపీ-ఎన్డీయే కూటమి 4,300లకు పైగా సీట్లు గెలుచుకుని దాదాపు 94!! స్థానాలను క్లీన్ స్వీప్ చేస్తే, కాంగ్రెస్ కేవలం 14 స్థానాలకే పరిమితమై దారుణంగా తుడిచిపెట్టుకుపోయిందని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్ ను ఈవీఎం కానీ బ్యాలెట్ పేపర్లలో అయినా తిరస్కరిస్తున్నారని ఆయన అన్నారు. దేశ ప్రజలు ప్రధాన మంత్రి మోడీ చేసిన సంక్షేమ పథకాలే బిజెపిని గెలిపిస్తున్నాయని ఆయన భీమా వ్యక్తం చేశారు బిజెపి గెలుపును చూసి కాంగ్రెస్ నాయకులకు చెమటలు పడుతున్నాయని అందుకని దేశ సంక్షేమ కార్యక్రమాలను దేశ ప్రజలకు చేరకుండా వ్యవహారాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. ,తెలంగాణ, కర్ణాటకల్లో గెలిస్తే ప్రజాస్వామ్యం గెలిచినట్లా? బీజేపీ గెలిస్తే ఓట్ల చోరీయా? కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఆయన అన్నారు. ప్రజల ఆదరణ కోల్పోయిన రాహుల్ గాంధీ, రాజ్యాంగబద్ధ వ్యవస్థలైన కేంద్ర ఎన్నికల సంఘంపై నిరాధార ఆరోపణలు చేస్తూ వ్యవస్థలను బలహీనపరిచే కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఏదో ఒక విషయాన్ని తీసుకొని రోడ్లపై నాటకాలు చేస్తున్నారని ఆయన అన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలకు దేశవ్యా ప్తంగా ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రజల ఆదరణ కోల్పోయిన రాహుల్ గాంధీ, రాజ్యాంగబద్ధ వ్యవస్థ లైన కేంద్ర ఎన్నికల సంఘంపై నిరాధార ఆరోపణలు చేస్తూ వ్యవస్థలను బలహీనపరిచే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు.



ప్రజలకు క్షమాపణ చెప్పాలి ఓటమికి కారణాలు విశ్లేషించుకోకుండా ప్రజా స్వామ్య ప్రక్రియపై, ఓటర్ల విచక్షణపై బురదజల్లుతున్న రాహుల్ గాంధీ వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రచ్చ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నిరాధార ఆరోపణ లతో పబ్బం గడుపుకోవాలని చూస్తే రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు దేశవ్యాప్తంగా ఘోర పరాభవం తప్పదని హెచ్చరించారు.

## రోడ్డుపైనే మా బతుకులు..

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త :

పట్టణంలోని పాత బస్టాండ్ ప్రవేశ మార్గం వద్ద రోడ్డు పక్కన చిరువ్యాపారాలు చేసుకుంటున్న వారిని తొలగించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టడం వివాదానికి దారితీసింది. ఆకస్మికంగా వచ్చి వ్యాపారాలు ఖాళీ చేయాలని ఆదేశించడంతో బాధిత మహిళా వ్యాపారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.పాత బస్టాండ్ ముఖద్వారం వద్ద దశాబ్దాలుగా పలువురు మహిళలు మొక్కజొన్న కంకులు కాలుస్తూ, చిరు తినుబండారాలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్యలను కారణంగా చూపుతూ అధికారులు వారిని అక్కడ నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారు. దీంతో వ్యాపారులు అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. దాదాపు 30 ఏళ్లుగా తాము ఇదే ప్రాంతంలో వ్యాపారం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఇప్పటివరకు తమ



వల్ల ఎవరికీ ఎలాంటి ఆసౌకర్యం కలగలేదని వారు వాపోయారు.రద్దీగా ఉండే రహదారిపై ఇష్టారాజ్యంగా నిలుపుతున్న ఆటోల వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుంటే, వాటిని వదిలేసి పొట్టకూటి కోసం రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే తమపైనే అధికారులు ప్రతాపం చూపుతున్నారని పలువురు ఆరోపించారు. ప్రత్యామ్నాయం చూపకుండా అకస్మాత్తుగా దుకాణాలు తొలగిస్తే తాము రోడ్డున పడతామని కన్నీటిపర్యంతమయ్యారు. అధికారులు, పాలకులు మానవతా దృక్పథంతో స్పందించి తమ జీవనోపాధిని కాపాడాలని వేడుకుంటున్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంఘనంగా జిల్లా స్థాయి పోషణ మేళా

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:




పిల్లలు, గర్భిణులు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో కీలకమని జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూవో) లక్ష్మీ మ్మరాజం పేర్కొన్నారు. 9వ జాతీయ పోషణ మాసం ముగింపు సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని కళ్యాణలక్ష్మి మ్మ గార్డెన్‌లో జిల్లా స్థాయి పోషణ మేళా నిర్వహించారు.సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్లు, ఏఎంసీ చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూవో మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీడీపీవో సబిత మాట్లాడుతూ.. గర్భధారణ నుంచి చిన్నారి రెండేళ్ల వయసు వరకు ఉండే తొలి 1,000 రోజులు ఎదుగుదలకు అత్యంత కీలకమని, ఆ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటూ సమతుల్య ఆహారం తీసుకోవాలని వైద్యాధికారులు అవగాహన కల్పించారు. అనంతరం పోషకాహార ప్రదర్శనను తిలకించారు. కార్యక్రమంలో సీడీపీవోలు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్‌వాడీ

## రీ సర్వే వివరాలు పక్కాగా నమోదు చేయాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

భూభారతి రీ సర్వే ప్రక్రియలో క్షేత్రస్థాయి వివరాలను అత్యంత కచ్చితత్వంతో నమోదు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలు, సర్వేయర్లకు నిర్వహించిన ఒక్కరోజు శిక్షణా తరగతుల్లో ఆమె మాట్లాడారు.జిల్లాలో రీ సర్వే కోసం 18 రోవర్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, రెవెన్యూ అధికారులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు సంయుక్తంగా బృందాలుగా ఏర్పడి వేగంగా సర్వే పూర్తి చేయాలని సూచించారు. సర్వే ప్రారంభానికి ముందు గ్రామసభ నిర్వహించి ప్రజలకు పూర్తి సమాచారం అందించాలన్నారు. ముందుగా గ్రామ సరిహద్దులను గుర్తించి, నీటిపారుదల, అటవీ శాఖల సమన్వయంతో ప్రభుత్వ భూములను రక్షి ంచాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏడీ (సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్) శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు:

డీఎస్పీసిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:ర్యాగింగ్‌కు పాల్పడితే విద్యార్థుల భవిష్యత్ నాశనమవుతుందని డీఎస్పీ కె.నాగేంద్రచారి హెచ్చరించారు. పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాలలో గురువారం యాంటీ ర్యాగింగ్ కమిటీ, మోటివేషన్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ర్యాగింగ్ చట్టరీత్యా తీవ్రమైన నేరమని, కేసు నమోదైతే జైలుశిక్షతో పాటు ఉద్యోగావకాశాలు కోల్పోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు పరస్పర గౌరవంతో మెలగుతూ క్యాంపస్‌ను ర్యాగింగ్ రహితంగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ నాగేశ్వర్, ఎస్సై అశోక్, అసోసియేట్ డీన్ డా.ఎస్.ఉపేందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.